
9లో

వరంగల్ సిటి మార్చి25 ప్రభాతవార్త

వరంగల్ మహా నగర పాలక సంస్థ కు సంబంధించిన 2026, 2027 సంవత్సరానికి రూ. 1040.58 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్ ను మున్సిపల్ పాలకమండలి సభ్యులు ఆమోదించారు.బుదవారంవరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 20262027 సంవత్సరానికిరూ.1040 కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలతో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది.బల్దియా అకౌంట్స్ అధికారి శివ లింగం బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.

## బల్దియా బడ్జెట్ రూ. 1040.58కోట్లతో ఆమోదం

ప్రస్తుత పాలకమండలికి చివరి బడ్జెట్ సజావుగా సాగినా బడ్జెట్ సమావేశం




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 26, మార్చి 2026 16 పేజీలు


# డీలర్లకు భారమైన భద్రత


2లో

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి

చౌక ధరల దుకాణాలకు ఏళ్ల తరబడి దొడ్డు బియ్యం పంపిణీ చేశారు. ఈ బియ్యాన్ని డీలర్ల నుండి రేషన్ కార్డు లు కలిగిన వినియోగదారులు బియ్యం తీసుకొని పక్కదారి పట్టించారు. దొడ్డు బియ్యం వ్యాపారంగా మారింది. దొడ్డు బియ్యం వ్యాపారం చేసే మాఫియా తయారు కావడంతో అక్రమ అమ్మకాలు, కొనుగోళ్ల నియంత్రణకు ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు పౌరసరఫరాల శాఖ చర్యలు తీసుకుంది. అందుకు బాధ్యులైన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. పిడి యాక్ట్ అమలు చేశారు. అయినప్పటికీ దొడ్డు బియ్యం అమ్మకాల మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకపోవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది.

- పురుగుల పాలైన దొడ్డు బియ్యం
- సన్న బియ్యానికి పురుగులు పట్టకుండా చర్యలు
- సంవత్సర కాలంగా డీలర్లకు తప్పని తిప్పలు
- ప్రభుత్వ ఆదేశాలకై ఎదురుచూపులు

## ఇండ్లపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో మేలు

వరంగల్ సిటి ప్రభాతవార్త : ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్‌టాప్‌లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.బుధవారం వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిజిఅర్ఈడిసిఓ) ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.




- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- అదనపు ఆదాయాన్ని సోలార్ ప్లాంట్ ద్వారా పొందవచ్చు
- నగరం ప్రజలు పథకం సద్వినియోగం చేసుకోవాలి
- జెండా ఊపి ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద

2లో

## నీటి కోసం రైతుల కన్నీళ్లే

- శ్రీరాంపతి రైతులకు తప్పని కష్టాలు
- అధికారికంగా పదకొండు వందల ఎకరాలు
- అక్రమ కాస్తూ ఆరు వందల ఎకరాలు
- అధికారికంగా ఉన్న పొలాలు ఎండిపోతుండే
- రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యమే


2లో

గోవిందరావుపేట ప్రభాతవార్త. లక్నవరం చెరువు కింద, రబి వ్యవసాయం కోసం రంగాపూర్, కోట కాలువ, శ్రీ రాంపతి కాలువ ల రొటేషన్ పద్ధతి ప్రకారం సుమారుగా ఐదువేల ఎకరాలు సాగునీరు అందించాలని ఐబి అధికారులు నిర్ణయించడం జరిగింది. ఆ క్రమంలో ఆ కలవల కింద ఉన్న రైతులు వరి పంట సాగు చేస్తున్న క్రమంలో అన్నాధికారికంగా కాలువల వెంట ఉన్న రైతులు సుమారుగా శ్రీరాం పతి , కోట కాలువ, గాంధీనగర్ పరిధిలో ఉన్న ఎర్రగుంట లో 90 మోటార్లు ఏర్పాటు చేసి అక్రమంగా కాస్తు చేస్తూ, అధికారికంగా ఉన్న రైతుల పొలాలు ఎండిపోయే దిశగా ఉన్నాయి.

## భద్రకాళి అమ్మవారికి చామంతి పుష్పాలతో పుష్పార్చన

2లో

శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవ రాత్ర మహోత్సవములు..

ఏడవ రోజుకు చేరుకున్న కార్యక్రమాలు



ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ : శ్రీ భద్రకాళీ దేవస్థానంలో సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహెూమార్చ నాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి తెలుపురంగు చామంతి పుష్పాలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు పసాద వితరణ జరిగింది.

# డీలర్లకు భారమైన భద్రత

పురుగుల పాలైన దొడ్డు బియ్యం

సన్న బియ్యానికి పురుగులు పట్టకుండా చర్యలు

సంవత్సర కాలంగా డీలర్లకు తప్పని తిప్పలు

ప్రభుత్వ ఆదేశాలకై ఎదురుచూపులు



**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి**
చౌక ధరల దుకాణాలకు ఏళ్ల తరబడి దొడ్డు బియ్యం పంపిణీ చేశారు. ఈ బియ్యాన్ని డీలర్ల నుండి రేషన్ కార్డు లు కలిగిన వినియోగదారులు బియ్యం తీసుకొని పక్కదారి పట్టించారు. దొడ్డు బియ్యం వ్యాపారంగా మారింది. దొడ్డు బియ్యం వ్యాపారం చేసే మాఫియా తయారు కావడంతో అక్రమ అమ్మకాలు, కొనుగోళ్ల నియంత్రణకు ఒకవైపు పోలీస్ శాఖ మరోవైపు పౌరసరఫరాల శాఖ చర్యలు తీసుకుంది. అందుకు బాధ్యులైన వారిపై కేసులు కూడా నమోదు చేశారు. పిడి యాక్ట్ అమలు చేశారు. అయినప్పటికీ దొడ్డు బియ్యం అమ్మకాల మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకపోవడంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. దొడ్డు బియ్యం సరఫరా నిలిపి వేయించి సన్న బియ్యం తెల్లకార్డులు కలిగిన వారందరికీ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే 2025 మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్నగర్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారు. కొత్తగా అర్హులైన వారికి రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. సంవత్సర కాలంగా సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది. ప్రజలంతా సంతోషంగా చౌక ధరల దుకాణాల నుండి సన్నబియ్యాన్ని తెచ్చుకొని వండుకొని తింటున్నారు. కానీ సంవత్సర కాలంగా దొడ్డు బియ్యం మాత్రం చౌక ధరల దుకాణాల్లో నిల్వ ఉంటున్నాయి. వీటి విషయంలో నేటి వరకు ప్రభుత్వము, పౌర సరఫరాల శాఖ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయకపోవడంతో డీలర్లు దొడ్డు బియ్యాన్ని భద్రపరచలేక నానా అవస్థలు పడుతున్నారు. వీటి భద్రత భారంగా తయారైందని వాపోతున్నారు. దొడ్డు బియ్యం పురుగుల పాలవుతున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతకాలం భద్రపరచాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని అంటున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా డీలర్లు దొడ్డు బియ్యం నిల్వలకు భద్రత కరువు అవుతుందని వాపోతున్నారు. సన్న బియ్యం పంపిణీ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా మంచి ఆదరణ లభించడంతో విజయవంతంగా కొనసాగిస్తున్నారు. కానీ చౌక ధరల దుకాణాల్లో నిల్వ ఉన్న దొడ్డు బియ్యం గురించి ఎవరు పట్టించుకోవడంలేదని అంటున్నారు. చౌక ధరల దుకాణాల్లో ఉన్న సన్న బియ్యానికి కూడా పురుగులు పట్టే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన చెందుతున్నారు. ఒక దశలో దొడ్డు బియ్యం వేలం వేయాలని ప్రభుత్వము యోచించినప్పటికీ అమలులో కార్యరూపం దాల్చలేదు. దీంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగా పరిస్థితి తయారైంది. సంవత్సర కాలంగా దొడ్డు బియ్యం విషయమై స్పష్టమైన ఆదేశాలు రాకపోవడం శోచనీయమని పలువురు డీలర్లు అంటున్నారు. ముక్క వాసన వస్తున్నాయని, సన్న బియ్యం తీసుకునేందుకు వస్తున్న తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు ముక్కు మీద వేలేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దొడ్డు బియ్యం నిల్వల విషయమై చౌక ధరల దుకాణాల డీలర్లు ఎన్నో పర్యాయాలు ఆయా మండలాల తాసిల్దార్లకు విన్నవించారు. సమావేశాల్లో కూడా అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని తాసిల్దారులు సమాధానం ఇవ్వడంతో డీలర్లు కూడా మౌనం వహించక తప్పలేదు. కానీ క్షేత్రస్థాయిలో డీలర్లు మాత్రం దొడ్డు బియ్యం భద్రత విషయంలో మాత్రం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# వెంకటాపురం మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గంలో చేయాలి

కాంగ్రెస్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్ డిమాండ్.



ప్రభాత వార్త వాజేడు కొత్తగా చేసే డైలీమిటేషన్ లో భాగంగా వెంకటాపురం మండలాన్ని నూతన అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ వర్మ డిమాండ్ చేశారు. గత వంద సంవత్సరాల నుంచి చారిత్రాత్మకంగా పేరున్న వెంకటాపురం పాత నూగురు తాలూకా ఉందని గుర్తు చేశారు. లోట పిటల గండి నుండి దుమ్ముగూడెం మండలం రాళ్ల గూడెం వరకు సమితి సమితి గా కొనసాగిందని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో ఇప్పటికే వాజేడు వెంకటాపురం మండలాలు వెనకబడి వివక్షతకు గురైన విషయాన్ని ప్రజలందరికీ తెలుసని అన్నారు. వెంకటాపురం మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటిస్తే వాజేడు వెంకటాపురం మండలాలు అభివృద్ధి చెందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ రెండు మండలాలు ఇప్పటికే జిల్లా ఒకటి నియోజకవర్గం ఒకటిగా అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని ఇటీవల సీతక్క ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో అభివృద్ధి జరుగుతుందని పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే వెంకటాపురం అసెంబ్లీ నియోజకవర్గం కావాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.

# నీటి కోసం రైతుల కన్నీళ్లే

శ్రీరాంపతి రైతులకు తప్పని కష్టాలు

అధికారికంగా పదకొండు వందల ఎకరాలు

అక్రమ కాస్తూ ఆరు వందల ఎకరాలు

అధికారికంగా ఉన్న పొలాలు ఎండిపోతుండే

రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యమే

**గోవిందరావుపేట ప్రభాతవార్త.** లక్నవరం చెరువు కింద, రబి వ్యవసాయం కోసం రంగాపూర్, కోట కాలువ, శ్రీ రాంపతి కాలువ ల రొటేషన్ పద్ధతి ప్రకారం సుమారుగా ఐదువేల ఎకరాలు సాగునీరు అందించాలని ఐబి అధికారులు నిర్ణయించడం జరిగింది. ఆ క్రమంలో ఆ కలవల కింద ఉన్న రైతులు వరి పంట సాగు చేస్తున్న క్రమంలో అన్నాధికారికంగా కాలువల వెంట ఉన్న రైతులు సుమారుగా శ్రీరాం పతి , కోట కాలువ, గాంధీనగర్ పరిధిలో ఉన్న ఎర్రగుంట లో 90 మోటార్లు ఏర్పాటు చేసి అక్రమంగా కాస్తు చేస్తూ, అధికారికంగా ఉన్న రైతుల పొలాలు ఎండిపోయే దిశగా ఉన్నాయి. లక్నవరం సరస్సు కింద ఖరీఫ్ పంటలకు ఎలాంటి కష్ట,నష్టాలు రాకుండ,నీటి సమస్య లేకుండా అయితే ఖరీఫ్ పంట వెళ్లదీస్తారు. ఎండాకాలం రబీ పంట మొదలయ్యే సమయానికి అధికారులతో రైతులందరూ కలిసి తైబందీ ఏర్పరచుకొని గోవిందరావుపేట మండలంలో లక్నవరం సరస్సుకు ఉన్న ఏ కాల్వకు నీరు అందియాలీ అని నిర్ణయించుకున్న తర్వాతే రైతులు రబీ పంటకు సిద్ధమవుతారు.తైబంది నిర్ణయానంతరం రబీ పంటకు గాను రంగాపూర్, కోట కాలువ, శ్రీరాంపతి కాల్వ కింద నీళ్ళు పంటలకు అంది ఇవ్వాలని అధికారులు,రైతుల సమక్షంలో నిర్ణయం తీసుకొని వరి నాట్లు సాగు చేశారు,అధికారుల అంచనా ప్రకారం లక్నవరం సరస్సు కింద 5000 ఎకరాలు సాగుకు నిర్ణయించినారు.కానీ అదనంగా ఆరు వందల ఎకరాలు అక్రమ సాగు చేయడం వలన రైతులకు నీటి కష్టాలు ఎదురైనాయి.వరి పంటలు తీరా పొట్ట సమయానికి వచ్చేసరికి అక్రమ సాగు వలన శ్రీరాం పతి కాల్వ కింద నీళ్లు సరిగ్గా అందక పంటలు పొట్ట సమయానికి నీరు సరిపోక ఎండిపోతున్న, పంటలకు నీరు అందించడానికి రైతన్నలు పడుతున్న కష్టాలు అంతా,ఇంత కాదు.శ్రీరాం పతి కాల్వ పై మోటార్లు పెట్టి అక్రమ సాగు చేస్తున్న వారిపై ఇంతవరకు అధికారులు ఎలాంటి చర్య తీసుకోవడం లేదని రైతులు అధికారులపై మండిపడుతున్నారు.ఎవరిని ఏమీ అనని నిస్సహాయ స్థితిలో ఉన్న రైతన్నలు బుధవారం నాడు పాపాయి పెల్లి గ్రామం నుండి గాంధీనగర్ గ్రామం మీదుగా వెళ్ళే కాల్వను గాంధీనగర్ గ్రామ రైతులు వారి సొంత ఖర్చులు పెట్టుకొని మరమ్మత్తు చేసుకుంటూన్నారు. సుమారు 9 కిలోమీటర్ల మేర ఉన్న కాల్వను శుద్ధి చేయడానికి కాల్వలో ట్రాక్టర్లు దింపి రోటవేటర్ ద్వారా కాల్వలో ఉన్న పూడికను చెత్తను తీపిస్తున్నారు.ఎన్నిసార్లు అధికారులకు సమాచారం అందించిన గాని అక్రమ సాగుపై అధికారులు ఇంతవరకు చర్య తీసుకోవడం లేదని రైతులు అంటున్నారు.అక్రమ సాగుపై చర్య తీసుకుంటే ఇప్పుడు నీటి కోసం రైతులు ఇన్ని కష్టాలు పడాల్సిన అవసరం లేదని, కాలువల పరిశుభ్రత కోసం ఇంత వ్యయం ఖర్చు పెట్టాల్సిన అవసరం రాకుండా ఉండేదని, పంటలు పొట్ట సమయానికి ఎండిపోకుండా ఉండేవని, రైతన్నలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ పంట సాగుపై దృష్టి సారించాలని, అక్రమ సాగుచేసిన కాలువలలో మోటర్లు పెట్టి సాగుచేసిన, రైతులపై చర్యలు తీసుకోవాలని, అధికారులను అధికారికంగా కాస్తులో ఉన్న రైతులు కోరుకుంటున్నారు. గాంధీనగర్ రైతులు బానోతు బాలు, మారబోయిన సారయ్య, బోళ్ల అశోక్, మాలోత్ సదర్ లాల్, చల్పూరి శ్రీనివాస్, బానోత్ జోగ్యా, మాలత్ హరి, బోళ్ల శీను, టక్టర్ సహాయంతో పూడిక తీసే పనులు చేపట్టారు.






# ఇండ్లపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో మేలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అదనపు ఆదాయాన్ని సోలార్ ప్లాంట్ ద్వారా పొందవచ్చు

నగరం ప్రజలు పథకం సద్వినియోగం చేసుకోవాలి

జెండా ఊపి ప్రచార వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ సత్య శారద

**వరంగల్ సిటి మార్చి25 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్‌టాప్‌లపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.బుధవారం వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిజిఅర్ఈడిసిఒ) ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార వాహనాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక కిలోవాట్ సోలార్ ప్యానెల్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు,మూడు కిలోవాట్లు మరియు అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల ప్లాంట్లకు రూ. 78 వేల వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు. గృహ వినియోగదారులు ఈ పథకం ద్వారా తమ విద్యుత్ అవసరాలను తీర్చుకోవడంతో పాటు, మిగిలిన విద్యుత్తును పవర్ గ్రిడ్‌కు అందజేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకంపై విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రచార వాహనాన్ని వినియోగిస్తున్నట్లు తెలిపారు.అలాగే మహిళా సమాఖ్యల ద్వారా కూడా ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జడ్పీ సీఈవో రాంరెడ్డి,టిజిరెడ్ కో జిల్లా మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్ కుమార్ యాదవ్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి అమ్మవారికి చామంతి పుష్పాలతో పుష్పార్చన

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవ రాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఏడవ రోజు కార్యక్రమాలలో 25032026 బుధవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తెలుపురంగు చామంతి పుష్పాలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు పసాద వితరణ జరిగింది. బుధవారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి శ్రీ వేల్పుల భాస్కర్సత్యవతి, రోహిత్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనువునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణ చందర్, మోత్కూరి మయూరి, రామేశ్వర్రావు, గాండ్ల నవంతి తదితరులు పాల్గొన్నారు. బుధవారం ప్రముఖ వ్యాపారవేత్తలు కాసం వుల్లయ్య బట్టల దుకాణం అధినేత కాసం నమశ్శివాయ, దేవస్థానమునకు 16 ఎల్.ఈ.డి లైట్లు దేవాలయ ధర్మకర్తల సమక్షమున పర్యవేక్షకులు, కాంతికుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ దాచేపల్లి సీతారం తదితరులున్నారు.



## నిబద్ధతతో పనిచేస్తున్న డాక్టర్ నిఖిల్‌ను సత్కరించిన డీసీపీ

**జనగామ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :**

జనగామ ప్రాంత ప్రజలకు, పోలీసు సిబ్బందికి నిరంతరం సేవలను అందిస్తూ, తన విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.నిఖిల్ సేవలను గుర్తిస్తూ జనగామ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ బుధవారం ప్రత్యేకంగా సత్కరించారు. డాక్టర్ ని




ఖిల్ జనగామ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తూ, అత్యవసర పరిస్థితుల్లోనూ, క్లిష్టమైన కేసులలోనూ ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలను అందిస్తున్నారన్నారు. పోలీసుశాఖకు సంబంధించిన వివిధ కేసుల దర్యాప్తులో పీఎంఇ ఎంతో కీలకపాత్ర పోషిస్తుందని, అలాంటి సందర్భాల్లో డాక్టర్ సమయపాలన, నైపుణ్యం పోలీసు దర్యాప్తుకు ఎంతో తోడ్పడుతున్నాయని డీసీపీ రాజమహేంద్రనాయక్ పేర్కొన్నారు. అలాగే, ప్రజలపట్ల సేవాభావంతో ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సేవలు అందించడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా డా.నిఖిల్‌ని శాలువాతో సత్కరించి వారి సేవలను, జనగామ ఏరియా ఆసుపత్రి వైద్యులందరి సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలంపాట రూ.1.50లక్షలు

**నర్మెట, మార్చి 25 ప్రభాతవార్త :**

నర్మెట మండలకేంద్రంలో ప్రతి బుధవారం గ్రామపంచాయతీ



ఆధ్వర్యంలో నిర్వహించే అంగడివేలం 2026-27 సంవత్సరంగాను సర్పంచ్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ హాజరై బుధవారం వేలంపాట నిర్వహించగా రూ.1.50లక్షలకు పులి రాజు పాట దక్కించుకున్నారు. కాగా రహదారి పశువుల సంత షెడ్యూలు రానందున బుధవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కంద కట్ల శ్రీధర్, ఉపసర్పంచ్ కొలిపాక స్వామి, వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, బండి నాగరాజు, పాతూరు ప్రశాంత్, పులి రేణుక, కొలిపాక యాదగిరి, బిల్ కలెక్టర్ చిర్రా వెంకట్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

**బచ్చన్నపేట, మార్చి 25 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలం కొన్నె గ్రామంలో శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో బుధవారం మొదటిరోజున గణపతిపూజ మొదలుకొని పుణ్యవచనం ఉత్సవ అఖండ దీపారాధన, రక్షాబంధనము, ఉత్సవమూర్తులకు అభిషేకము మంటపారాధనతో సర్పంచ్ స్వర్ణలత శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. మూడు రోజుల కార్యక్రమాలు మూడోరోజు అయిన నవమిరోజున శ్రీ కోదండరామస్వామి కి సీతా అమ్మవారికి కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ, ఆ తరువాత పల్లకి సేవ కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో పురోహితులు మినాలాపురం హనుమంతరావు, సిద్దార్థశర్మ, సిద్ధి రాములు, సిద్ధారెడ్డి, రామాంజనేయులు, లక్ష్మణ్ గౌడ్, భద్రయ్య, అభినయ, సంపత్, శ్రీరాములు, కలకుంట్ల స్వామి గ్రామస్తులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రభంజనం

**కొడకండ్ల, మార్చి 25 ప్రభాతవార్త :**

ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలలో కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు వందశాతం సీట్లు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రధానోపాధ్యాయుడు దోర్ణం ప్రభాకర్ తెలిపారు.



ఆయన మాట్లాడుతూ ఎనిమిది మంది గురుకులం ప్రవేశపరీక్ష వ్రాస్తే ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందన్నారు. అమ్మాయిలు నలుగురు కొడకండ్ల గురుకులంలో అబ్బాయిలు నలుగురు, తొర్రూర్ గురుకులాల్లో సీట్లు సాధించి ప్రభుత్వ పాఠశాలల సత్తా చాటారన్నారు. ఈ విజయంతో పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారంవల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయన్నారు. భవిష్యత్తులో ఇంకా గొప్పవిజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తంచేశారు. పాఠశాల తరఫున విజేతలకు అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా అన్నిరకాల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య, క్రమశిక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పసునూరి ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బీఆర్ఎస్‌పార్టీ ఆర్థికచేయూత

**రఘునాథపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు భర్త ఎలబోయిన మల్లేశం చేపలు పట్టడానికి వెళ్లిన మత్స్యకారుడు ఎలబోయిన మల్లేశం చెరువులోపడి మృతి చెందిన సంగతి విధితమే అతని కుటుంబానికి సహాయంగా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు వారి వంతుగా బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు గుండె జోసఫ్ ఆధ్వర్యంలో రూ.25వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గవాని విజయ నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ నానాజీ, మాజీ ఎంపీటీసీ ప్రభుదాస్ బీఆర్ఎస్ మండల నాయకులు రాములు, జైపాల్, నాగరాజ్, నర్సింహులు, వార్డ్ సభ్యులు, నరసింహులు, నవీన్, రమేష్, భాస్కర్, మాజీ వార్డ్ మెంబర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## జనగామలో తెగబడ్డ దొంగ తాళం వేసిన ఇంట్లో తులంన్నర బంగారం చోరీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:**

జనగామ జిల్లా శివారు కాలనీలో అర్ధరాత్రి ఒక దొంగ మంగళవారం అర్ధరాత్రి బీభత్సం సృష్టించాడు. తాళం వేసి ఉన్న ఓ ఇంట్లోకి ప్రవేశించిన గుర్తుతెలియని దుండగుడు, బీరువాలో ఉన్న తులంన్నర బంగారు గొలుసును అపహరించుకుపోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పక్కా పథకం ప్రకారం చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్క్ ధరించి వచ్చిన సదరు వ్యక్తి, కట్టర్‌తో ఇంటి తాళాలను చాకచక్యంగా పగులగొట్టాడు. అనంతరం లోపలికి ప్రవేశించి, బీరువాను తెరిచి అందులో భద్రపరిచిన తులంన్నర బంగారు చైన్‌ను ఎత్తుకెళ్లాడు.. పోలీసులకు సమాచారం అందించారు.సీసీ కెమెరాలో రికార్డైన దృశ్యాలు:సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## హెల్మెట్లు ధరించండి.. సురక్షితంగా గమ్యాని చేరుకోండి

**చిల్పూర్, మార్చి 25 ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి అని ఏసీపీ బీమ్ శర్మ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా కర్ణాపూర్‌స్టేజ్ వద్ద బుధవారం వాహనదారులతో ఏసీపీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం వల్ల చాలా సందర్భాల్లో ప్రాణాపాయం నుండి బయట పడే అవకాశం ఉంటుందని వివరించారు. అంతే కాకుండా వాహనం నడిపే సమయంలో ఇంట్లో మన ఆత్మీయ కుటుంబసభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు పెట్టుకోవాలని, అతివేగం పనికిరాదన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, పెట్రో కానిస్టేబుల్స్, గ్రామ ప్రజలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.






## కారుతో ఢీకొట్టి పరారైన నిందితుడిని పట్టుకున్న పోలీసులు

**నర్సింహులపేట,మార్చి25 ప్రభాతవార్త.**

.కారుతో ఢీకొట్టి వ్యక్తి మృతికి కారణమై పరారైన నిందితుడిని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట పోలీసులు ఛేదించి పట్టుకున్నారు.స్థానిక ఎస్సై మాలోత్ సురేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సింహులపేట మండలం వంతడుపల స్టేజి సమీపంలో ఒంటిగుడిసె తండాకు చెందిన సైదులు(65) అనే వ్యక్తి మేకలను మేపడానికి వ్యవసాయ భూముల్లోకి వెళ్తుండగా ఈ క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు.సమాచారం అందిన వెంటనే పోలీసులు



సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.కుమారుడు నాగన్న ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఆ దిశగా దర్యాప్తు చేశారు.సీసీ ఫుటేజీల పరిశీలనతో వాహనాన్ని గుర్తించి నిందితుడు బొజ్జన్నపేట గ్రామానికి చెందిన రమేష్ గా గుర్తించి పట్టుకున్నారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను త్వరగా గుర్తించడం మాత్రమే కాకుండా అవాంఛనీయ సంఘటనలను నివారించడంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.రోడ్డు భద్రతను పెంపొందించడంలో కూడా సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ కేసు ఛేదించడంలో చురుకుగా పనిచేసిన కానిస్టేబుల్ రమేష్, అజిత్ లను ఎస్ఐ సురేష్ అభినందించారు.

## కట్టర్‌తో తాళాలు పగులగొట్టి ఇంట్లో చోరీ

### - తులంనర బంగారు చైన్ అపహరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ శివారు దత్తంనగర్ కాలనీ ప్రాంతంలో తాళంవేసి ఉన్న ఇంట్లో ఓ దుండగుడు చోరీకి పాల్పడి తులంనర చైన్‌ను దొంగిలించిన సంఘటన బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. జనగామ శివారులోని దత్తంనగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న జనగామలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పనిచేస్తున్న టీచర్ జోసఫ్ ఇంటికి తాళంవేసి ఉండగా గమనించిన గుర్తుతెలియని ఓ దుండగుడు చేతులకు గ్లౌజ్‌లు, ముఖానికి మాస్క్‌ధరించి ఇంటితాళాన్ని, ఇంట్లోని బీరువాను కట్టర్‌తో తెరిచి బీరువాలో ఉన్న తులంనర బంగారు గొలుసును ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. కాగా, ఈఘటన స్థానికంగా కలకలం రేపింది. ఐతే దొంగతనానికి పాల్పడిన వ్యక్తి బనియన్, చెడ్డి ధరించి ఉన్నట్లు సీసీకెమెరాలో రికార్డు ప్రకారం పోలీసులు గుర్తించినట్లు సమాచారం.

## తాటిచెట్టుపైనుంచి పడి గీతాకార్మికుడి మృతి

**చిల్పూర్, మార్చి 25 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలంలో ఓగీతాకార్మికుడు తాటిచెట్టుపైనుంచి పడి మృతిచెందిన సంఘటన బుధవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం పూజారి రమేష్ (53) రోజువారిలా చిన్నపెండ్యాల గ్రామ శివారులో తాటివనంలో తాటిచెట్టు ఎక్కి కల్లుగీస్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడగా తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్సనిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందించినట్లు ఎస్ఐ తెలిపారు.




## గురుకుల ఫలితాల్లో 'గౌతమ్ మోడల్ స్కూల్' సత్తా..!

మహముత్తారం, మార్చి 25, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. ఇటీవల వెలువడిన ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులు కాటారంలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ సౌజన్య మరియు ప్రిన్సిపాల్ వల్లపురెడ్డి రాంచందర్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.సీట్లు సాధించిన వారిలో నలుగురు బాలురు, నలుగురు బాలికలు ఉన్నారని వారు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, 100 శాతం ఫలితాలను నమోదు చేయడం పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. నాణ్యమైన బోధన, ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణ వల్లే విద్యార్థులు ఈ ఘనత సాధించారని వారు కొనియాడారు. ప్రభుత్వ గురుకులాల్లో సీట్లు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ పిల్లల విజయంలో తోడ్పడిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## పాఠశాలలో మధ్యాహ్న భోజన తనిఖీ

**-మెనూ పాటించాలని**

**ఉపసర్పంచ్ మహేందర్ సూచన**

కాటారం, మార్చి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఒడిపిలవంచ గ్రామంలో బుధవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలను ఉపసర్పంచ్ ఇసునం మహేందర్, వావిళ్ళ సాజన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని వారు స్వయంగా పరిశీలించారు.భోజనం నాణ్యతపై ఆరా తీస్తూ.. విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని భోజన కార్మికులకు, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ.. పరీక్షల సమయంలో సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదవాలని కోరారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు ఆకాంక్షి ఁచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, వావిళ్ళ గణేష్ మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ఫోక్సో కేసులో బాల నేరస్థులను జువెనల్ హోమ్‌కు తరలింపు

**-మహదేవపూర్ ఉర్దూ స్కూల్‌లో జరిగిన దారుణ సంఘటన**

మహదేవపూర్, మార్చి 25, ప్రభాతవార్త

మహదేవపూర్‌లో ఈనెల 23న జరిగిన బాధితురాలి కిడ్నాప్, అత్యాచారం సంఘటనలో ముడిపడిన బాల నేరస్థులను జువెనల్ కోర్టులో హాజరు పరిచారు. జువెనల్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వారిని రిమాండ్ చేసి, వరంగల్‌లోని అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించారు.

**-ఎవరూ లేని సమయంలో బలవంతపు కిడ్నాప్...!**

ఈనెల 23న మహదేవపూర్ ఉర్దూ స్కూల్‌లో బాధితురాలిని ఎవరూలేని సమయంలో బాల నేరస్తులు బలవంతంగా కిడ్నాప్ చేశారు. తర్వాత చిన్నారిపై దారుణంగా అత్యాచారం చేశారు. సంఘటన తెలిసిన వెంటనే స్థానిక పోలీసులు చర్య తీసుకొని నిందితులను అరెస్ట్ చేశారు.

**-జువెనల్ కోర్టు రిమాండ్..వరంగల్ అబ్జర్వేషన్ హోమ్‌కు తరలింపు...**

జువెనల్ కోర్టులో బాల నేరస్థులను హాజరు పరిచిన తర్వాత మేజిస్ట్రేట్ వారిని రిమాండ్‌కు ఉత్తర్వు చేశారు. వెంటనే వారిని వరంగల్ అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించారు. ఈమేరకు కాటారం డిఎస్పీ ఏ.సూర్యనారాయణ, మహదేవపూర్ సిఐ ఎన్.వెంకటేశ్వర్లు, మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ ఇట్టి విషయాన్ని ధృవీకరించి వివరాలు వెల్లడించారు. సంఘటన జరిగిన వెంటనే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బాల నేరస్థులను జువెనల్ హోంకు తరలించినట్లు తెలిపారు. బాధితురాలికి అవసర చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

## నేడు మహముత్తారం పిఏసిఎస్ సర్వసభ్య సమావేశం

మహముత్తారం, మార్చి 25, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వార్షిక సర్వసభ్య సమావేశం నేడు గురువారం నిర్వహించనున్నట్లు సంఘం సీఈఓ మార్క శ్రీధర్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఉదయం 10 గంటలకు పీఏసీఎస్ నూతన కార్యాలయ భవనంలో ఈ సమావేశం ప్రారంభం కానుంది. పీఏసీ చైర్మన్ పగడాల రాజు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సంఘం అభివృద్ధి, రైతులకు అందజేస్తున్న సేవలు, భవిష్యత్తు ప్రణాళికలు మరియు వార్షిక బడ్జెట్ అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సహకార సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి

గార్ల,మార్చి25,ప్రభాతవార్త:



మండలంలోని కోట్యానాయక్‌తండా గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని ఉపసర్పంచ్ బి.లక్ష్మి, మాజీ సర్పంచ్ బానోత్ శ్రీనులు డిమాండ్ చేశారు. కోట్యానాయక్ తండా గ్రామపంచాయతీలో అవినీతిపై విచారణ చేపట్టాలని వార్డు సభ్యులు, గ్రామస్థులు బుధవారం ఎంపీడీఓ మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సర్పంచ్, కార్యదర్శులు గ్రామ సభలు జరుపకుండా పాలకవర్గానికి తెలియపరచకుండా, తీర్మానాలు చేయకుండా చేస్తున్నారని, కొన్నింటికి తీర్మానం లేకుండా బిల్లులు డ్రా చేసి నిధులు దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నిధుల దుర్వినియోగంపై మండల అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవీందర్, బేబీయం, నరేష్, వీరన్న, గ్రామస్థులు వశ్య, బాబురావు, మోహన్, నగేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజారోగ్యం కోసమే మెగా హెల్త్ క్యాంప్

**-కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక**

**-కాటారం పీహెచ్‌సీలో నేడు మెగా హెల్త్ క్యాంప్**

**-సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ మౌనిక పిలుపు**

కాటారం, మార్చి 25, ప్రభాతవార్త

మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే ఉద్దేశంతో నేడు గురువారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారీ మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడుతోందని వైద్యాధికారిణీ డాక్టర్ మౌనిక తెలిపారు.ఈ శిబిరానికి వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ నిపుణులైన వైద్యులు రానున్నారని ప్రధానంగా స్త్రీల వైద్య నిపుణులు (గైనకాలజిస్ట్), మహిళల ఆరోగ్య సమస్యలు మరియు గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఎముకల వ్యాధి నిపుణులు (ఆర్థోపెడిక్) కీళ్ల నొప్పులు, ఎముకల బలహీనత వంటి సమస్యలకు చికిత్స అందిస్తారన్నారు. కంటి చూపు సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేస్తారన్నారు. పంటి నొప్పి మరియు ఇతర నోటి సంబంధిత సమస్యలకు సలహాలు, చికిత్స అందిస్తారన్నారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన డాక్టర్లు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున కాటారం మండలంలోని గ్రామాల ప్రజలు, ముఖ్యంగా మహిళలు మరియు వృద్ధులు ఈ అవకాశాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కోరుతున్నారు.

## ఉచిత శిక్షణతో గిరిజన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు

**-ప్రభుత్వ ప్రతిభా గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల**

కాటారం, మార్చి 25, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని 16 ప్రభుత్వ ప్రతిభా గురుకుల కళాశాలల్లో (సీఓఈ) 2026-27 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు కాటారం గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ఆసనాడ మాధవి బుధవారం ప్రకటనలో తెలిపారు. ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రాంతీయ సమన్వయ అధికారి టి.హరి సింగ్ ఆదేశాల మేరకు ఈ వివరాలను వెల్లడించారు.ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఈ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతో పాటు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న ఎస్టీ విద్యార్థులు..దరఖాస్తు గడువు: మార్చి 12, 2026 నుండి ఏప్రిల్ 07, 2026 వరకు, పరీక్ష తేదీ: ఏప్రిల్ 19, 2026, దరఖాస్తు రుసుము: ఉచితం. ఎంపిక విధానం: ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ (మెరిట్) ఆధారంగా, దరఖాస్తు చేయు విధానం: ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం 8333800221 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని లేదా కాటారంలోని గిరిజన గురుకుల (బాలుర) కళాశాల కార్యాలయంలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు. గిరిజన విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకుని ఉన్నత చదువుల్లో రాణించాలని ఆమె పిలుపునిచ్చారు.

## బైక్, ఎడ్లబండి ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి

కాటారం, మార్చి 25, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని జెన్‌కో సమీపంలో ఎడ్లబండిని ద్విచక్ర వాహనం ఢీకొట్టి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాల మేరకు పలిమెల మండలం సర్వాయిపేటకు చెందిన తిప్పనపల్లి రమేష్ ద్విచక్రవాహనంపై కాటారం నుండి తన స్వగ్రామానికి వెళ్తుండగా అవతలి వైపు నుండి ఎడ్లబండికి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. సంఘటన సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు చేరుకొని ప్రమాదానికి సంబంధించిన వివరాలతో దర్యాప్తు చేపట్టి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.



# ట్రంపు యుద్ధోన్మాదం మోడీ వత్తాసుతో ప్రజలకు తీవ్ర నష్టం

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త

అమెరికా ట్రంప్ ఆదిపత్య ధోరణితో యుద్ధోన్మాదంతో నియంతృత్వంగా వ్యవహరిస్తూ దేశాల మధ్యన చిచ్చు పెడుతూ అమాయక ప్రజలను బలికొంటున్నదని ప్రపంచ అశాంతిని సృష్టిస్తుందని అలాంటి విధానాలకు మోడీ ప్రభుత్వం వత్తాసు పలకడం సిగ్గుచేటని ఎంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు.బుధవారం ఎంసిపి ఐ(యు) వరంగల్ జిల్లా కమిటీ సమావేశం సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన నర్సంపేట పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఇరాన్ తో ఇజ్రాయిల్ అమెరికా యుద్ధంలో అమాయక పసిపిల్లలు మహిళలు సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రపంచవ్యాప్తంగా చమురు గ్యాస్ కొరత ఏర్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు.అమెరికా అనుసరిస్తున్న సామ్రాజ్యవాద దోపిడీ విధానాలతో అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పెత్తందారి పోకడలను అనుసరిస్తూ యుద్దాలను ప్రేరేపిస్తూ ఆయుధ సంపత్తి వ్యాపారాన్ని కొనసాగిస్తుందని ఆవేదన




వ్యక్తం చేశారు ఇలాంటి పరిస్థితుల్లో యుద్ధాన్ని వ్యతిరేకించుతూ నష్టపోయిన దేశాలకు అండగా నిలవాల్సిన మోడీ ప్రభుత్వం యుద్ధోన్మాధ అమెరికా ట్రంప్ చర్యలకు వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసం అని దేశంలో గ్యాస్ చమురు నిలువలు తగ్గిపోయి ధరలు పెరుగుతున్న స్థితిలో యుద్దాలకు వ్యతిరేకంగా నిలబడాల్సిన మోడీ ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహరించడం దారుణం అన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రజలంతా నిలబడాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ప్రజా వ్యతిరేక ట్రంప్ మోడీ విధానాలను ప్రజల్లో బట్టబయలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజల ప్రయోజనార్థం ప్రవేశపెట్టాల్సిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్లు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించి స్వార్థపూరిత ప్రయోజనాల కోసం ప్రవేశపెట్టడం జరుగుతున్నదని ఈ క్రమంలో ప్రజలు అనేక అవస్థలు పడుతున్న ప్రాధాన్యతలకు అనుగుణంగా కేటాయింపులు జరపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజా వ్యతిరేక కేంద్ర రాష్ట్ర బడ్జెట్లను వ్యతిరేకిస్తూ కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలను నిరసిస్తూ ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న,మంద రవి, జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు,నాగెల్లి కొమురయ్య, మాలోత్ సాగర్,ముక్కెర రామస్వామి, సుంచు జగదీశ్వర్‌లతో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మేస్త్రి లా నూతన కమిటీ ఏర్పాటు

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో బుధవారం రోజున భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం నర్సంపేట కార్యాలయం నందు అధ్యక్షులు కాటబోయిన సాంబయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా బండారి కుమారస్వామి, రాయపురం రాజు, కీసర సాంబయ్య, దేవండ్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వేముల శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు కొలిపాక మోహన్, గుర్రం వెంకన్న, మల్యాల పద్మారావు, బల్ల కుమార్,కానుగుల యాదగిరి, కోశాధికారి పసునూరి వెంకటేశ్వర్లులను ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులు అందరూ స్వచ్ఛందంగా పక్షపాతం లేకుండా భవన నిర్మాణ తాపీ మేస్త్రి సంఘం అభివృద్ధికి తోడ్పడుతామని అన్నారు

# అనారోగ్య బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

నల్లబెల్లి,మార్చి 25, ప్రభాతవార్త



అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని మండలంలోని నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్ పేర్కొన్నారు.బుధవారం నందిగామ గ్రామానికి చెందిన ఇస్లావతు సునీత గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో బాధితురాలు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 46,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి మోహన్ ఆధ్వర్యంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గండు మహేందర్, దుకిరె గోపాల్, గాజులపాటి శ్రీనివాస్,జంగిలి చిరంజీవి, పోరిక హనుము,మోర్తాల రఘుపతి,బెజ్జంకి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సాహసభలుడు సర్పంచ్

**-బావిలో పడిన వృద్ధ మహిళ**

**-సాహసోపేతంగా కాపాడిన సర్పంచ్**

**-అభినందించిన గ్రామస్తులు**

నల్లబెల్లి, మార్చ్ 25,ప్రభాతవార్త





ఓ వృద్ధ మహిళ ప్రమాదవశాత్తు బావిలో పడడంతో ఆ శబ్దాన్ని గమనించిన సర్పంచ్ సాహసోపేతంగా ఆ వృద్ధురాలు కాపాడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.గ్రామస్తులు,సర్పంచ్ కథనం ప్రకారం కన్నారావుపేట గ్రామానికి చెందిన కష్వజ్వల సరోజనా అనే యుద్ధ మహిళ ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడడంతో పంచాయతీ సిబ్బంది చేత విధులు నిర్వర్తిస్తున్న గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తి ఆ శబ్దాన్ని విని హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని బావిలో దూకి వృద్ధ బాయిలను కాపాడడంతో పాటు గ్రామస్తుల సహకారంతో బావిలో నుండి పైకి తీసుకోవచ్చాడు. మహిళలకు ప్రాణహాని కలగకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు.ఆ వృద్ధమైన పరిస్థితి నిలకడగా ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.వృద్ధ మహిళను కాపాడిన సర్పంచును గ్రామస్తులు అభినందించడంతో పాటు సాహసబలుడు సర్పంచ్ అని కొనియాడారు.ఈ సంఘటన పరిసల గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాలకు దావనంల వ్యాపించింది.అందరి నోట శభాష్ సర్పంచు అని మండలంలోని అన్ని గ్రామాలలో అభినందన వెల్లువ విరిసింది.

# ఉపాధిహామి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త



జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పెండ్యాల రాజు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో బుదవారం ఉపాధిహామి పథకంపై గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నగరబోయిన కట్టయ్య, వార్డు మెంబర్ ఓరుగంటి అశోక్, బండారి రాము, అంద్రు రాధిక రత్నాకర్‌రెడ్డి, బండారి స్వప్న రమేష్, నర్సయ్య, రమణారెడ్డి, జంగ రంగారెడ్డి, మామిడాల వేణు, కొండబత్తుల రవీందర్, జీవన్‌రెడ్డి, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్, నరగామ సిబ్బంది బిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నల్లబెల్లి, మార్చ్ 25, ప్రభాతవార్త



గ్రామాలలోని మౌలిక వసతుల తోపాటు సమగ్ర అభివృద్ధి చేయడమే ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధులనుండి సీసీ రోడ్డు పనులు మంజూరి కాగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సర్పంచ్ ఎరుకల లలిత రఘునా అధ్యక్షతన బుధవారం తిరుపతిరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ పక్క సంక్షేమ పథకాలను అమలు చేయడం మరోపక్క అభివృద్ధి కార్యక్రమాలను నిర్విరామంగా కొనసాగించడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని ఆయన గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నియోజకవర్గం అనేక రకాల ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.మండలంలోని ప్రతి గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల్ అశోక్,ఇస్తారు శేఖర్ గౌడ్,జస్టిస్‌ఎల్ మండల అధ్యక్షులు బాబు సింగ్,గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్, పైడి,మద్ది మేడారం జాతర చైర్మన్ రాజేష్.ఉపసర్పంచ్ శోభన్. మండల బీసీ సెల్ కార్యదర్శి నల్లగొండ సుధాకర్. మాజీ సర్పంచ్ చంద్రమోళి ఎరుకల రవీందర్. బాబు నరేష్ వార్డు సభ్యులు స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరంలాంటిదని నర్సంపేట బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుదవారం దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకొండ రవివర్మ, నాయకులు హింగ్యే రామరావు, అజ్మీర దంజ్యానాయక్, బూర్గు రవీందర్, రాజేశ్వర్‌రావు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, రమేష్, అంబరగొండ రాజేశ్వర్‌రావు, సర్పంచ్‌లు బూర రాధిక హేమచందర్, కూరతోట స్వప్న సురేష్, కొలుగూరి సుజాత, నాయకులు, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, ముత్యాల కుమారస్వామి, వెంది సక్కుబాయి, బుర్రి సునిత, కొలగాని రవి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన సర్పంచ్

నెక్కొండ,మార్చి 25,ప్రభాతవార్త

నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామంలో గౌరవ శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో 5 లక్షల రూపాయల ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ బక్కి కవిత అశోక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్ర సాంబయ్య, వార్డు సభ్యులు బోనగిరి సుస్మిత శివ, కొత్తూరు అనిషా నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోక అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి సంపత్,ఎర్ర విజేందర్,సంగని మధుకర్, కర్రె రాంరెడ్డి,పున్నం జయపాల్ రెడ్డి, ఛిద్రబోయిన సమ్మయ్య,ఛిద్రబోయిన రాజు, పిట్టల బిక్షపతి,నల్లపు రాజేందర్,బాకీ మహేష్,మాంకాల మధుకర్, బోనగిరి వీరాస్వామి,దొంగరి సూరయ్య, కంకణాల బిక్షపతి, బొమ్మెర యాలాద్రి ఊట్ల ప్రవీణ్,రామగిరి నరేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీ కేసులపై వేగవంత చర్యలు

## త్వరిత పరిష్కారానికి కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్ సంపత్‌రావుతో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కేసుల పురోగతిని సమీక్షించారు.నమోదైన కేసులు, పరిష్కరించినవి, బాధితులకు అందిన పరిహారం వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు త్వరితంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్సీ యాక్షన్ ప్లాన్‌ను




ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అమలు చేస్తామని, ప్రభుత్వ పథకాలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు.ఏఎస్పీ మనన్ భట్ మాట్లాడుతూ కేసులపై వేగంగా చర్యలు తీసుకుంటున్నామని, ఎఫ్ఐఆర్ నుంచి విచారణ వరకు పురోగతిని వివరించారు.సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# రుణాల మంజూరు వేగవంతం చేయాలి

## అర్హులందరికీ వెంటనే రుణాలు అందించాలి:

### కలెక్టర్ దివాకర టీఎస్.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి బ్యాంకు రుణాలు వేగంగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్టు అధికారి దివాకర టీఎస్ బ్యాంకర్లను ఆదేశించారు.బుధవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వివిధ బ్యాంకుల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాల కింద రుణాల పురోగతిని పరిశీలిస్తూ, వ్యవసాయం, విద్య, స్వయం ఉపాధి రంగాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సంక్షేమ పథకాల రుణ దరఖాస్తులు బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని, గ్రౌండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న బ్యాంకులు పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు.జిల్లా ఆర్థికాభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని, రైతులు మరియు సామాన్య ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో ఏపీవో వసంతరావు, ఎస్‌డీసీ ప్రతాప్, డీడీ జనార్దన్, ఎస్‌వో రాజ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణకు సహకారం అవసరం.

### సర్ మ్యాపింగ్ విజయానికి పార్టీల భాగస్వామ్యం కీలకం.

### కలెక్టర్ దివాకర టీఎస్.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ములుగు నియోజకవర్గానికి సంబంధించిన సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు 72.47 మ్యాపింగ్ పూర్తైందని తెలిపారు.బూత్ లెవల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని, ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తయ్యేందుకు పార్టీల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు కూడా రాజకీయ పార్టీలు ముందుకు రావాలని సూచించారు.సమావేశంలో ఆర్డీవో వెంకటేష్, ఎన్నికల విభాగం అధికారి సలీం తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలో ఉద్రిక్త వాతావరణం

### గిరిజన సంఘ నాయకుల ముందస్తు అరెస్టులు.

హనుమకొండ జిల్లా మార్చి 25 ప్రభాతవార్త.



హనుమకొండ జిల్లా బంజారాల ఆరాధ్య దైవం, గొప్ప సంఘసంస్కర్త సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రంలోని పేద గిరిజన వర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మరియు పెండింగ్ స్కాలర్షిప్స్, రియాంబర్స్మెంట్, ఉద్యోగ నోటిఫికేషన్లు తక్షణమే భర్తీ, బ్యాక్లాగ్ ఎస్టీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన డిక్లరేషన్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి గిరిజన సంఘాలు పిలుపునిచ్చిన నేపథ్యంలో ముందస్తు చర్యగ కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, గిరిజన. శక్తి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గుగులోతు రాజునాయక్ ఉపాధ్యక్షులు వాంకుడోత్ అశోక్ నాయక్ లను కాకతీయ యూనివర్సిటి పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు కునుసోతు మురళి నాయక్ ను హనుమకొండ సుబేదారి పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అర్ధరాత్రి అరెస్టులతో తమ ఉద్యమాన్ని అణిచివేయలేరని ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుంటూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# టీజీ సెట్ ఫలితాలలో అమరావతి విద్యాలయం 100 శాతం ఉత్తీర్ణత

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త




తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టిజిసెట్ ఫలితాలు బుధవారం విడుదల కాగా అమరావతి విద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారని ప్రధానో పాధ్యాయులు వీరగాని రాజయ్య తెలిపారు. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్షలకు 40 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాయగా 40 మందికి సీట్లు రావడంతో ప్రతి సంవత్సరం సాధిస్తున్న విధంగానే 100 ఫలితాలను సాధించిందని రాజయ్య పేర్కొన్నారు. అమరావతి విద్యాలయం విద్యార్థులు గత 30 సంవత్సరాల నుంచి లక్ష్మీదేవిపేట, చుట్టుప్రక్కల గ్రామాల పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిని మించి చక్కటి విద్యనందిస్తూ ప్రతి సంవత్సరం రికార్డు స్థాయిలో గురుకుల సీట్లు సాధిస్తుండడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. కాగా సీట్లు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రుల తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, అభినందించారు.

# వారి ఆరోపణల్లో నిజం లేదు

## కొందపెల్లి రాంచందర్ రావు

మంగపేట మార్చి 25, ప్రభాతవార్త.



ములుగు జిల్లా,మంగపేట మండల కేంద్రంలో సాదుల సౌందర్య అనేమహిళ ఇంటి స్థలాన్ని టిడిపి నాయకులు ఆక్రమించారని తెలంగాణ ఉద్యమ నాయకులు ఆరోపించటంలో ఎలాంటి నిజం లేదని కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా రామచందర్ రావు మాట్లాడుతూ 1986 లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామా రావు గంపోని గుడెం గ్రామంలో నిరుపేదలకు పక్క పెంకుటిల్లు మంజూరి చెసి నిర్మిస్తున్న క్రమంలో అప్పటి అదికారులు ఇట్టి స్థలాన్ని టిడిపికి కేటాయించగా ఈ స్థలంలో పార్టీ గద్ధె నిర్మాణంచెపట్టి ఎన్నో కారిక్రమాలు నిర్వహించ లెదా? గతంలో టిడిపిలో ఉండగా మాజీ మంత్రి దివంగత అజ్మీర చందూలాల్ , మాజీ ఎం ఎల్ ఏ బోజారావు రావు అప్పటి టిడిపి ఎంఎల్ఏ ,ప్రస్థుత మంత్రి సీతక్క కూడ అప్పటి టిడిపి కార్యక్రమాలలో పాల్గొని జెండా అవిష్కరించ లేదా? ప్రస్థుతం ఈ స్థలాన్ని చదను చెసే క్రమంలో స్థానిక టిడిపి నాయకులు ,ఎన్టీఆర్ అభిమానులు పాత గద్ధెను తీసి కోత్తగాగద్ధెను నిర్మిం చారు.తెలంగాణ ఉద్యమ నాయకులకు,సాదుల సౌందర్యకు 1986 నుండి ఇక్కడ టిడిపి గద్ధె నిర్మాణం చెసి కార్యక్రమాలు చెస్తూంటే ఎనాడు కనీసం ప్రతి ఘటించకపోకుండా ,కోందరు స్వార్ధపరులు కుట్ర పన్ని టిడిపిని బదనాం చెస్తూ తప్పుడు ప్రకటనలు ఇప్పిస్తూన్నారు. టిడిపి దళిత, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని, నాయకులు తప్పుడు పనులు చెయరని తెలుసు కోవాలని సూచించారు. ఇప్పటికైన తెలంగాణ ఉద్యమనాయకులు కోందరు స్వార్ధపరులు, రియల్టర్స్ తప్పుడు మాటలు నమ్మకుండా టిడిపి గద్ధె ఎప్పటి నుంచి ఉన్నదో నిజ, నిర్ధారణ కమిటి వెసి ఇలాంటి ఆరోపణలకు తెర దించాలని కోరారు. కోండపల్లి రామచందర్ రావు టిడిపి మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్

# మిషన్ పోషణ్ 2.0పై అవగాహన కార్యక్రమం.

## అంగన్వాడీ సేవలపై ప్రజల్లో చైతన్యం

### సిడిపిఓ శిరీష.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ములుగు జిల్లాలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇంచర్ల రైతు వేదికలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పోషణ్ 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిడిపిఓ శిరీష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, పిల్లల అభివృద్ధి మైలురాళ్ల ప్రాముఖ్యతను వివరించారు. "అమ్మ మాట–అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేసి డోర్ టు డోర్ సర్వే ద్వారా పిల్లల నమోదు పెంచాలని సూచించారు. టేక్ హోమ్ రేషన్ వినియోగంపై హౌస్ విజిట్స్ నిర్వహించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు కొత్త భవనాల కోసం భూమి కేటాయించాలని ప్రజాప్రతినిధులను కోరారు. జిల్లాలో పిల్లలకు పాలు అందిస్తున్న ప్రత్యేక చర్యలను వివరించారు.కౌన్సిలర్లు, సర్పంచులు అంగన్వాడీ టీచర్ల సేవలను కొనియాడుతూ పిల్లల అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు.కార్యక్రమం అనంతరం పోషణ్ 2.0పై అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు.

# మద్యం సేవించి వాహనం నడపరాదు

సురక్షిత ప్రయాణం మీ చేతిలోనే.
ట్రాఫిక్ నిబంధనలు పాటించండి
ప్రాణాలను కాపాడండి
డ్రగ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు.
ప్రతి ఒక్కరు వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండి ఎలిమెంట్ ధరించాలి.
పసర ఎస్. ఐ. తాజుద్దీన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, గమ్యం చేరాలంటే సురక్షిత ప్రయాణం మీ చేతిలోనే ఉందని పసరా ఎస్సై తాజుద్దీన్ అన్నారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పసర ఎస్ ఐ తాజుద్దీన్ అన్నారు. అరివ్ ఆలివ్ ప్రోగ్రామ్ లో భాగంగా హెల్మెట్ పై అవగాహన సదస్సు. డ్రైవింగ్ లైసెన్స్ . డ్రగ్స్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు. డిఎస్పీ కిశోర్ సూచనల మేరకు పసర సి ఐ దయాకర్ పర్యవేక్షణలో పోలీస్ అధికారులు వాహన యజమానులు.డ్రైవర్ లకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి అవగాహన కల్పించారూ ఈ సందర్భంగా ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ వేగం కోసం ప్రాణాలను పణంగా పెట్టొద్దని హెచ్చరించారు. రహదారులపై జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల ప్రాంతంలో జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. "మీ కుటుంబ సభ్యులు మీ కోసం ఎదురు చూస్తున్నారు... కాబట్టి జాగ్రత్తగా డ్రైవ్ చేయండి, క్షేమంగా ఇంటికి చేరండి" అని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రధాన సూచనలు పాటించాలి సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించండి హెల్మెట్ లేకుండా డ్రైవ్ చేయొద్దు రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ చేయొద్దు మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవ్ చేయండి మద్యం సేవించి వాహనం నడపొద్దు సురక్షిత ప్రయాణం మీ చేతుల్లోనే ఉంది! ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు తదితరులు పాల్గొన్నారు సమయంలో తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ఉపయోగించాలి అని సూచించారు. రాష్

## ఏటూరునాగారం వార్త

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ఆనారోగ్యం కారణంగా ఇల్లందుల ఆగమ్మ ఇటీవలే మృతి చెందడంతో సర్పంచ్ బొమ్మకంటి వంశావతి రమేష్ కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ వంశవతి మాట్లాడుతూ ... మృతురాలి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చినా తనవంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండ తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, మండల ఎస్టీసెల్ అధ్యక్షులు, రామప్ప ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ మూడు విరేష్ , సీనియర్ నాయకులు కాసాని శ్రీహరి, గాజవేని ధనుంజయ్, గాజవేని రమేష్, యూత్ నాయకులు గాజర్ల చరణ్ పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య కాలుష్య కేంద్రంగా మడికొండ డంపింగ్ యార్డ్

మార్చి25(ప్రభాతవార్త) కాజీపేట



ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి మడికొండ యార్డులో చెత్తగుట్టలుగా పేరుకుపోయి విష రసాయనాలు వెలువడి మంటలు చెలరేగుతున్నాయి.దీని నుంచి వచ్చే పొగతో మడికొండ, రాంపూర్, ఎలుకుర్తి,నర్సింగరావు పల్లె,అయోధ్య పురం, కుమ్మరిగూడెం, టేకులగూడెం, బాపూజీ నగర్, డీజిల్ కాలనీ, కడిపికొండ,తరాలపల్లి వాసులు అష్ట కష్టాలు పడుతున్నారు.అని ఎం.సి.పి ఐ(యు)హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు.ఎంసీపీఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మడికొండ, రాంపూర్ ప్రాంతా లమధ్యనున్నటువంటి డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ రెడ్డి హంసా రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛ వరంగల్ చెత్త శుద్ధికరణ అంటూ గ్రేటర్ వరంగల్ ప్రజా విభాగం గొప్పలు చెబుతోంది.ఇంటి వద్ద తడి-పొడి చెత్త వేరు చేయాలని ప్రజలకు సూచిస్తుంది.మరోవైపు వరంగల్,హనుమకొండ నగరాల్లో 66 డివిజన్ల లో రోజూ పోగవుతున్న చెత్తను నిల్వ చేసేందుకు డంపింగ్ యార్డుల కొరత వెంటాడుతుంది.11 ఏళ్లుగా రాంపూర్ డంపింగ్ యార్డ్ ఒక్కటే దిక్కైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిరోజు 480 టన్నుల చెత్త రాంపూర్ డంపింగ్ యార్డ్ కు చేరడంతో రాంపూర్ డంపింగ్ యార్డ్ మొత్తం జామైందనీ అన్నారు.చెత్త పోయడానికి స్థలం లేదు నెలరోజులుగా వెలు వడుతున్న పొగతో స్థానిక ప్రజలు అల్లాడుతున్నారని వారన్నారు ప్రస్తుతం నాలుగు లక్షల టన్నుల చెత్తాచెదారం,పేరుకుపోయింది.చెత్త సమస్య రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. గాలి,నీరు,నేల చుట్టు పరిసర ప్రాంతాలు కాలుష్యం బారిన పడి నిత్యం పొగ విషవాయువులతో ప్రజల ప్రాణాలను మారణకాండలా దహించి వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ చైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్ జి.భాస్కర్,ఎం సి పి ఐ యు హన్మకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం నాగార్జున, మాస్,సావిత్రి పాల్గొన్నారు.

## ఘనంగా ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు

**మార్చి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
హనుమకొండ జిల్లాలోని చారిత్రక కట్టడం అయిన రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయ ప్రాంగణంలో కాకతీయ సామ్రాజ్య మహారాజు ప్రతాపరుద్ర దేవుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు దేవర విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువతీ యువకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి తప ప్రజ్వలనతో ప్రారంభించి, అనంతరం ప్రతాపరుద్రుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వీరత్వం, పరాక్రమం, పరిపాలనా దక్షతను స్మరించుకుంటూ పలువురు నాయకులు ప్రసంగించారు. కాకతీయుల సువర్ణ యుగాన్ని గుర్తుచేసుకుంటూ, ప్రతాపరుద్రుడి చరిత్ర ప్రతి తెలుగు వాడికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణురెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ, ఎంతో ఘనకీర్తి పొందిన ప్రతాపరుద్రుడి చరిత్రను వెలుగులోకి తీసుకువచ్చి రానున్న తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఈ జయంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి డివిజన్‌లో ఇటువంటి ఉత్సవాలు నిర్వహించి ప్రజలకు తమ వారసత్వ సంపదపై అవగాహన కల్పించాలని ఆకాంక్షించారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కాకతీయులు గొలుసుకట్టు చెరువులు నిర్మించి శతాబ్దాల క్రితమే రైతులకు సాగునీరు, త్రాగునీరు అందేలా అనేక జలాశయాలు నిర్మించారని తెలిపారు. ఆధ్యాత్మికత కోసం దేవాలయాలను నిర్మించి ప్రజలు ప్రశాంతంగా జీవించే విధంగా సమాజాన్ని తీర్చిదిద్దారని అన్నారు. వేయి స్తంభాల దేవాలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ మాట్లాడుతూ, క్రీ.శ. 1296 నుండి 1326 వరకు ప్రతాపరుద్రుడు కాకతీయ సామ్రాజ్యాన్ని పరిపాలించాడని తెలిపారు. ఆయన గొప్ప వీరుడు, పండితుడు, దయాదాక్షిణ్యాలు కలిగిన రాజుగా చరిత్రలో నిలిచాడన్నారు. ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఆధీనంలోని మాలికాఫూర్ సేనపై వీరోచితంగా పోరాడి విజయం సాధించినట్లు వివరించారు. కాకతీయుల కాలంలో సాహిత్యం, వాస్తు, శిల్పకళ, సంగీతం, నృత్యం వంటి రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెందాయని తెలిపారు. వరంగల్ కోట, రామప్ప ఆలయం, వేయి స్తంభాల దేవాలయం వంటి అద్భుత నిర్మాణాలు ఆ కాలపు వైభవాన్ని చాటుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది యువతీ యువకులకు కాకతీయ చరిత్రపై అవగాహన కల్పించారు. అలాగే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బుద్ధి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు తోటా వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, సురేందర్, రజవలి, జక్కుల రవీందర్ యాదవ్, తాడిశెట్టి విద్యాసాగర్, తోట పవన్, కుమార్ యాదవ్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, సోమయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన కొరతపై వస్తున్న వార్తలు కేవలం దుష్ప్రచారం

ప్రజలు ఆందోళన చెందవద్దు
బిజెపి రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి



**మార్చి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**
రాష్ట్రంలో ఇంధన (పెట్రోల్, డీజిల్) కొరత ఉందంటూ సోషల్ మీడియాలో మరియు కొన్ని వర్గాల్లో జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని బిజెపి రాష్ట్ర నాయకురాలు శ్రీమతి రావు పద్మారెడ్డి గారు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ఇప్పటికే స్పష్టం చేసినట్లుగా, రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. కేవలం తప్పుడు ప్రచారాల వల్ల ప్రజలు ఒక్కసారిగా బంకుల వద్దకు రావడంతో తాత్కాలికంగా రద్దీ ఏర్పడుతోంది తప్ప, సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంధన భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రవాణా వ్యవస్థలో ఎక్కడా ఆటంకాలు కలగకుండా, సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్రం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ప్రజలు ఇలాంటి పుకార్లను నమ్మి ఆందోళన చెందవద్దని, అవసరమైన మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేస్తూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు. రద్దీని పెంచి అనవసరమైన గందరగోళానికి దారి తీయవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం కూడా తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై దృష్టి సారించాలని, ప్రజలకు వాస్తవాలను వివరించాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు.

## రాములోరి కళ్యాణానికి ముస్తాబవుతున్న ఆలయాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.



ప్రతి ఏటా వచ్చే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి ప్రతి ఏడు లాగే ఈ ఏడు కూడా ముస్తాబవుతున్న రామ రాములోరి కళ్యాణానికి మండలం లో ఉన్న అన్ని గ్రామాలలో ఏర్పాట్లు చేస్తున్నారు. గోవిందరావుపేట మండలంలో ఉన్న 18 గ్రామాలలో ఉన్న రామ మందిరాలలో 27వ తారీకు శుక్రవారం నాడు జరగబోయే శ్రీరాముల కళ్యాణ మహోత్సవానికి రంగులు అద్ది, పచ్చని పందిళ్ళు వేసి వివాహ మహోత్సవానికి ముస్తాబవుతున్నాయి. మండలంలోని గ్రామాలలో ప్రజలు శ్రీరామనవమి శ్రీ సీత రాముల వారి కళ్యాణ మహోత్సవానికి చిన్న, పెద్ద, ఆడ,మగ అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని శ్రీ సీతారాముల వారి కళ్యాణాన్ని ఎంతో ఘనంగా జరుపుకుంటారు.

## గ్యాస్ వినియోగదారుల జేబులకు చిల్లు.

జేబులు నింపుకుంటున్న డెలివరీ బాయ్స్ నిబంధనలకు నీళ్లు వదిలిన అధికారులు

..కృత్రిమ కొరతతో ఇబ్బందులు పడుతున్న లబ్దిదారులు.

**ఆత్మకూర్ మార్చి 25 ప్రభాతవార్తవ్యం**

ప్రజలు వినియోగించే గ్యాస్ గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో కృత్రిమ గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. దానికి తోడు డెలివరీ బాయ్స్ వ్యవహారంతో ప్రజలను భయం వెంటాడుతుంది. అధికారులు గ్యాస్ కొరత లేదని బహిరంగంగా ప్రకటిస్తున్నప్పటికీ వినియోగదారులు మాత్రం ముందస్తుగానే ఎలాంటి ఇబ్బందులు పడద్దని గ్యాస్ ను బుక్ చేసుకుంటున్నారు. ఇదే అదునుగా గ్యాస్ డీలర్లకు సంబంధించిన ఆటో డెలివరీ బాయ్స్ (సిబ్బంది) గ్యాస్ వినియోగదారులను మోసం చేస్తున్నారు. ఎడాపెడా అక్రమ వసూళ్లు చేసి వినియోగ దారుల జేబులకు చిల్లులు పెడుతూ గ్యాస్ డెలివరీ బాయ్స్ తమ జేబులు నింపుకుంటున్నారు. ఆత్మకూరు మండల కేంద్రంలో గ్యాస్ ఏజెన్సీలపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోగ దారుడు గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకుంటే తన సెల్ ఫోన్ కు వచ్చిన ఓటీపీ ఆధారంగా రెండు మూడు రోజుల్లో సంబంధిత డీలర్లు గ్యాస్ సరఫరా చేసేవారు. ప్రస్తుతం మండల కేంద్రంలో గ్యాస్ బుక్ చేసుకుంటున్నా వినియోగ దారులకు ఓటిపి వచ్చినా గ్యాస్ వచ్చే సరికి పది రోజులు పడుతుందని గ్యాస్ డీలర్లు చెబుతున్నారు. వినియోగదారుల భయాన్ని డెలివరీ బాయ్స్ (సిబ్బంది) క్యాష్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**బుక్ చేసి 20 రోజులు దాటిన గ్యాస్ రాలేదు**

సిలిండర్ బుక్ చేసి 20 రోజులు దాటిన గ్యాస్ ఇంటికి డెలివరీ రాలేదు. ఆత్మకూర్ హెచ్ పి గ్యాస్ ఏజెన్సీ ఆఫీస్ వద్దకే వచ్చి తీసుకున్నానను

**ఓదెల శివ బాధితుడు**

అధికారుల తనిఖీలు ఎక్కడ? సరఫరాల అధికారులు మండల కేంద్రంలో ఉన్నారా అనే అనుమానాలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డొమెస్టిక్ సిలిండర్లను హోటల్ నిర్వాహకులు వినియోగించవద్దని నిబంధన ఉన్నప్పటికీ ఎక్కడ చూసినా హోటల్ నిర్వాహకులు డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోను హోటలల్స్ పై ఇప్పటివరకు తనిఖీలు చేసి చర్యలు తీసుకున్న సంఘటనలు కనబడలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్షణమే జిల్లా అధికారులు కృత్రిమ గ్యాస్ కొరత లేకుండా ప్రజల భయాన్ని తొలగించాలని కోరుతున్నారు




## చలో ముంబై జాతీయ సమావేశానికి పిలుపు



**ధర్మసాగర్, మార్చి 25 (ప్రభాతవార్త)**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షుడు బండారి సురేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఏప్రిల్ 7న ముంబైలో జరిగే చలో ముంబై జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణను అన్ని రాష్ట్రాల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంగారపు శ్రీనివాస్ మాదిగ, బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ఎండి శంషుద్దీను, మాచర్ల బాబు, చిలుక రాజు మాదిగ, సింగారపు పవన్ మాదిగ, పుట్ట ప్రణయ్ మాదిగ, పుట్ట ప్రభాకర్ మాదిగ, బొడ్డు దీపక్ మాదిగ, మల్లెపల్లి అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పరిమితికి మించి ప్రయాణం

**( పరకాల ప్రభాతవార్త)**

)పరకాల ప్రాంతంలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తున్నారు. దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే అపార ప్రాణ నష్టం జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వివిధ ప్రాంతాల్లోని పంటచేలు, పొలాల్లో, తోటల్లో పని చేయడానికి ఎవరూ లభించక దొరకక పోవడంతో ఇతర గ్రామాల నుంచి శ్రమజీవులను తరలిస్తున్నారు. తెల్లవారుజామునే లేచి వంట వార్పు చేసుకొని సద్ది కట్టుకొని పంటచేలకు చేరుకుంటున్నారు. మరికొందరు సాయంత్రం వేళ దాకా పనుల్లో పాల్గొంటున్నారు. ఒక్కొక్క ట్రాలీ ఆటో, ప్రయాణికుల ఆటోల్లో 20 మంది దాకా కిక్కిరిసి కూర్చొని, నిలబడి ప్రయాణించి గమ్యానికి చేరుకుంటున్నారు. అసలే వ్యవసాయ ప్రాంతాలకు వెళ్లే రహదారులు గుంతలమయంగా ఉంటాయి. అదే చినుకు పడితే చిత్తడిగా మారుతుంటుంది.ప్రమాదం అంచుల్లో వారు గమ్యానికి చేరుకుని పనులు చేయడం గమనార్హం. ఎంత జాగ్రత్తగా ఉన్న ఎదురుగా వచ్చే వాహనం అంతే అప్రమత్తంగా వస్తుందని అనుకోవడం కూడా ఊహించని ప్రమాదాలను తెచ్చిపెడుతున్న సందర్భాలు ఉన్నాయి. అసలే



తెల్లవారుజాము ప్రయాణం డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నా అనర్థం జరగవచ్చని పలువురు అంటున్నారు. ఈ విషయంలో అధికారులు ఆజమాయిషి లేకపోవడం గమనార్హం. అదే శ్రమజీవుల పాలిట శాపంగా పరిణమించే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి

## స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరం విజయవంతం

**ధర్మసాగర్, మార్చి 25 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా స్పెషలిస్ట్ మెగా వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో 200 మందికి పైగా రోగులను పరీక్షి ంచి రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఎంపీడీవో అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ జ్యోతి ప్రారంభించారు. శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అరుణ, ఆయుష్ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సూపర్వైజర్లు, ఫార్మసిస్టులు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

ప్రమాద ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

**ఆత్మకూర్, ప్రభాతవార్త మార్చి 25:**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూర్ సీఐ సంతోష్ తన సిబ్బందితో కలిసి గూడెపాడ్ సెంటర్‌లో "అరైవ్ అలైవ్" పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా పాటించాల్సిన రోడ్డు భద్రతా నియమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రాణాపాయం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం వల్ల ఎదురయ్యే ప్రమాదకర పరిస్థితులు, అధిక వేగంతో ర్యాష్ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. అలాగే ట్రిపుల్ రైడింగ్ చేయడం, మైనర్ పిల్లలు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం ఎంత ప్రమాదకరమో స్పష్టంగా తెలియజేశారు. ఈ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇక రోడ్డు ప్రమాదాల నివారణ దిశగా మరో కీలక చర్యగా నేషనల్ హైవే163 పై ప్రమాదాలకు అధికంగా గురయ్యే ప్రాంతాలను గుర్తించి, పత్తిపాక క్రాస్, దర్గా, గ్యాస్ సెంటర్ ప్రాంతాల్లో మూడు యాక్సిడెంట్ జోన్ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ బోర్డులు వాహనదారులకు ముందస్తు హెచ్చరికగా ఉండి, వేగం నియంత్రించుకోవడానికి సహాయపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సంతోష్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రాణ భద్రత మన చేతుల్లోనే ఉందని అన్నారు. పోలీసులు ప్రజల భద్రత కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని, అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేయాలి



**మార్చి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు. న్యూశాయంపేట పరిధి పోచంపల్లిలో తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, వరంగల్ వెస్ట్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇనుగాల రాధిక ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం 2వ రోజు 50 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ వద్దు ప్రాణాలు ముద్దు, ప్లాస్టిక్ ను నిషేధిద్దాం పర్యావరణాన్ని రక్షి ద్దాం అంటూ నినదిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి మనకు ఇచ్చిన వరమని, అయితే మన అలవాట్ల కారణంగా భూమి ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల భూమిని, జలాలను, జంతువులను నాశనం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి, గీతరాణి, డాక్టర్ విమల, జీ పి ఎస్ హెచ్.ఎమ్ ఉప్పలయ్య పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి చామంతి పుష్పాలతో పుష్పార్చన

**మార్చి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఏడవ రోజు కార్యక్రమాలలో 25032026 బుధవారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపబడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి తెలుపురంగు చామంతి పుష్పాలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు పసాద వితరణ జరిగింది. బుధవారం లక్షపుష్పార్చన కార్యక్రమానికి శ్రీ వేల్పుల భాస్కర్‌సత్యవతి, రోహిత్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తొనుపునూరి వీరన్న, ఒరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి, రామేశ్వరరావు, గాండ్ల నవంతి తదితరులు పాల్గొన్నారు. దాచేపల్లి సీతారాం తదితరులున్నారు

## చలివేంద్రం ప్రారంభం

**పరకాల మార్చి 25 (ప్రభాతవార్త )**




పరకాల పట్టణ తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రజలకి దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చలివేంద్రమును తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరకాల పట్టణంలోని కూరగాయల మార్కెట్ గల్లి లో గత కొన్ని సంవత్సరాల నుండి వేసవి కాలం లో పరకాల, పరిసర గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చలివేంద్రం ఏర్పాటు చేసేవాళ్ళం. ఈ సంవత్సరం నేటి నుండి వేసవికాలం పూర్తయ్యే వరకు కూల్ వాటర్ క్యాన్లతో సొంత ఖర్చులతో చలివేంద్రం ద్వారా చల్లటి నీటిని ప్రజలకు అందిస్తానని తెలిపారు. పరకాల ప్రజల ఆదరాభిమానాలతో ఆ భగవంతుని కృపతో ప్రజల సౌకర్యార్థం ప్రజల కోసం ప్రజా ఉపయోగ పనులను చేయడానికి సిద్ధంగా ఉన్నానని నా మీద నమ్మకముతో 9వ వార్డు ప్రజలు నన్ను నమ్మి మళ్ళీ కౌన్సిలర్గా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు

# బల్దియా బడ్జెట్ 1040.58కోట్ల తో ఆమోదం

**ప్రస్తుత పాలకమండలి కి చివరి బడ్జెట్**

**సజావుగా సాగినా బడ్జెట్ సమావేశం**

వరంగల్ సిటి మార్చి25 ప్రభాతవార్త

వరంగల్ మహా నగర పాలక సంస్థ కు సంబంధించిన20262027 సంవత్సరానికిరూ. 1040.58 కోట్ల అంచనాలతో బల్దియా బడ్జెట్ ను మున్సిపల్ పాలకమండలి సభ్యులు ఆమోదించారు. బుదవారంవరంగల్ మహా నగర పాలక సంస్థకు సంబంధించిన 20262027 సంవత్సరానికిరూ. 1040 కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలతో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన బుధవారం పాలక వర్గం ఆమోదించింది. బల్దియా అకౌంట్స్ అధికారి శివ లింగం బడ్జెట్ అంచనాలను వెల్లడించగా మెజారిటి సభ్యులు అంగీకారం తెలపడంతో పాలక వర్గం బడ్జెట్ ను ఆమోదించింది.




రూ.1040 కోట్ల 58 లక్షల 75 వేల అంచనాలతో బడ్జెట్ రూపొందించారు. ఇందులో రూ.349 కోట్ల 19 లక్షలు సాధారణ పన్నుల ద్వారా, రూ.685 కోట్ల 20 లక్షలు వివిధ గ్రాంట్ల ద్వారా, రూ 620 కోట్లు డీపాజిట్లు, అడ్వాన్సుల ద్వారా సమకూరుతుందని అంచనా వేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అధిక పన్ను భారం లేకుండా బడ్జెట్ అంచనా వేశామన్నారు. తెలంగాణ లో రెండవ అతిపెద్ద నగరం వరంగల్. అలాంటి నగరాన్ని అన్ని విధాల మరింత అభివృద్ధి చేయడానికి ప్రస్తుత బడ్జెట్ రూపకల్పన చేశామని అన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అన్ని విధాల వరంగల్ నగరానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. అయన నాయకత్వం లో వరంగల్ రూపురేఖలు మరింతగా మారుతాయని అన్నారు. ఈ బల్దియా బడ్జెట్ సమావేశం లో హన్మకొండ జిల్లా కలెక్టర్, జిడబ్ల్యూఎంసి ఇంచార్జి కమిషనర్ చాహత్ బాజ్ పాయి, డిప్యూటీ మేయర్ రిజ్వాన శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియా వింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టానుసారంగా ఇసుక దందా

**అసైన్డ్ భూముల్లో నెరుస్తున్న**

**పట్టించుకొని రెవెన్యూ అధికారులు**

**పర్మిషన్ లేకుండా దర్జాగా**

**దందా చేస్తున్న అక్రమార్కులు**

వర్ధన్నపేట/మార్చి 25 ప్రభాత వార్త

కట్ర్యాల గ్రామ చివారు ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద పర్మిషన్లు లేకుండా అసైన్డ్ భూములల్లో గోదావరి ఇసుక వ్యాపారం చేస్తున్నారు కొందరు. లోకల్ ఇసుక అకేరు వాగు నుండి



అక్రమంగా తరలిస్తున్నారంటూ దాదాపు నెల రోజుల నుండి ఇసుక నడుపుతున్నవారిపై కేసులు నమోదు చేస్తూ అకేరు ఇసుకను ఆపించారు. అది అగుడమే తడవుగా వెంటనే ఎలాంటి రెవెన్యూశాఖ, మైనింగ్ శాఖ పర్మిషన్లు లేకుండానే గోదావరి ఇసుకను డంప్ చేసుకొని ఇష్టానుసారంగా రేట్లతో అమ్మకాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్ధన్నపేట తహసీల్దార్ వివరణ కోరగా ఇసుక డంపులకు ఎక్కడ పర్మిషన్లు లేవని కేవలం రక్షణ, శివ బిల్డింగ్ మెటీరియల్స్ పేరున అప్లికేషన్లు వచ్చినవి తప్ప ఎవ్వరికీ పర్మిషన్లు ఇవ్వలేదని అక్రమంగా వెలిసిన డంపులు మా దృష్టికి వస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అకేరు ఇసుక బాధితులు ఆక్రందవందలాది కుటుంబాలు అకేరు వాగుపై ఆధారపడిన కుటుంబాల పొట్ట కొట్టిన కొంత మంది నాయకులు మాపై లేని పోనీ ఆరోపణలు చేసి వారు స్వలాభం కోసం ఇసుక డంపులను ఏర్పాటు చేసుకుంటున్నారని వాపోతున్నారు.

# దేశాభివృద్ధికి కార్యకర్తలు పునరంకితం కావాలి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది**

**డాక్టర్ వన్నాల వెంకటరమణ**

వర్ధన్నపేట/మార్చి 25 ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 శిక్షణ తరగతులు బుధవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా ముగిశాయి. మండల అధ్యక్షురాలు కొండేటి అనిత అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సమావేశానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన తర్వాత మొదటిసారి వర్ధన్నపేట మండలానికి విచ్చేసిన డాక్టర్ వెంకటరమణను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు.

**జనసంఘం నుండి వికసిత్ భారత్ వరకు..**



ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ 1951లో జనసంఘం స్థాపన నుండి నేటి వరకు పార్టీ ఎదిగిన తీరును వివరించారు. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి వంటి మహనీయుల అడుగుజాడల్లో నేడు ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా (వికసిత్ భారత్) నిలబెట్టడమే లక్ష్యంగా ప్రధాని మోదీ సామాజిక, ఆర్థిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. పార్టీ సిద్ధాంతాలను పుణికిపుచ్చుకున్న సుశిక్షితులైన కార్యకర్తలే బిజెపికి బలమని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, జిల్లాలోనే అగ్రస్థానంలో నిలపాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా కార్యదర్శి రాయపురపు కుమారస్వామి, ప్రశిక్షణ అభియాన్ సహ కన్వీనర్ గార్లపాటి మంజులారెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ మైసా రాములు, కట్రియాల సర్పంచ్ రాయపురం రమ్యరాజు, నాంపల్లి యాకయ్య, తేజ నాయక్, అడుపరాజు, సోమిరెడ్డి, శ్రీరాముల సంపత్, నక్క రవి, గిరి, సట్ల అనిల్, వేల్పుల కార్తిక్, మల్లెపాక రాకేష్, మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, బూత్ స్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుండెపోటుతో విశ్రాంత డిఈఈ నరేందర్ మృతి

**నివాళులు ఘటించిన**

**టిపిఆర్ యుఎస్ సభ్యులు**

వరంగల్ క్రైం మార్చి 25 ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరం పరిమళ కాలలో విశ్రాంత ఇరిగేషన్ డి ఈ ఈ రామ నరేందర్ (67) గుండెపోటుతో అయన స్వగృహంలో మృతి చెందారు. మృత వార్త తెలియగానే పలువురు టిపిఆర్ యు ఎస్ ఉద్యోగులు అధ్యక్షుడు బిట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం మృత్యుని స్వగృహం పరిమళ నగర్ చేరుకొని ఆయన భౌతిక దేహం పై పూలమాలలు వేసి ఘన నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా



అధ్యక్షుడు బిట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మృదుస్వభావి, సౌమ్యుడు నరేందర్ మృతి తీరని లోటు అని ఆయన అన్నారు. మృతుడికి భార్య, కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండు కామేశ్వర్ రావు, పూర్ణచంద్రరావు, బత్తుల సత్యం, మాటేటి జనార్ధన్, చిదురాల సుదర్శన్ తదితరులు నివాళులు ఘటించారు.



# వరంగల్ వార్త

## హనుమాన్ టెంపుల్ అభివృద్ధికి 3 లక్షల విరాళం

**అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త

కొమ్మాల గ్రామ ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధి కోసం, శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి మానవతా దృక్పథంతో ..3,00,000ల ఆర్థిక సహాయాన్ని అల్లం బాలకిషోర్ రెడ్డి అందించారు. ఇది వీరి సేవాస్ఫూర్తికి ప్రతీక .అట్టి ప్రహరీ గోడ నిర్మాణ పనులను స్వయంగా పర్యవేక్షి ంచుటకుదేవాలయాన్ని సందర్శించిన అల్లం మర్రెడ్డి వారితో మధు , ఇతరులు పాల్గొని నిర్మాణ పురోగతిని పరిశీలించారు. గ్రామ అభివృద్ధి, దేవాలయ పరిరక్షణ, భక్తుల రక్షణ. ఈ మూడు లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని చేస్తున్న ఈ సేవా కార్యక్రమం .ప్రజల మనసుల్లో నిలిచిపోయే ఆదర్శంగా నిలుస్తుంది. అల్లం బాల కిషోర్ రెడ్డి సేవా భావానికి కొమ్మాల గ్రామ ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## తై బజార్ వేలం వాయిదా

ప్రభాతవార్త పర్వతగిరి:



వరంగల్ జిల్లా పర్వతగిరి గ్రామపంచాయతీ బుధవారం రోజు జరిగిన అంగడి వేలం అప్సెట్ ప్రైజ్ రానందున. వేలం వాయిదా వేయడం జరిగింది. మరల తేదీ 28.03.2026 రోజున నిర్వహించడం జరుగును. కావున ఆసక్తి గల వారుడిపాజిట్ చెల్లించిపాటలో పాల్గొన వలసిందిగా స్థానిక సర్పంచ్ శ్రీ చీదురు శంకర్ , లీశివీ శ్రీ శేషు తెలియపరిచినారు.

## ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో యువతకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

వర్ధన్నపేట/మార్చి 25 ప్రభాత వార్త



నేటి ఆధునిక యుగంలో యువత కేవలం స్మార్ట్‌ఫోన్‌లకే పరిమితం కాకుండా, శారీరక దృఢత్వంపై దృష్టి సారించాలనే లక్ష్యంతో వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య యువతకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. సామాజిక మార్పుకు క్రీడలే మార్గంగ్రామీణ యువకుల్లో నైపుణ్యం పెంచేందుకు క్రీడలు దోహదపడతాయని, శారీరక దృఢత్వం తో పాటు యువకులు చేడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఉంటారని నేటి సమాజంలో యువత మత్తు పదార్థాల కు, ఆన్లైన్ గేమ్ లకు అలవాటు పడి జీవితాలను అర్థాంతరంగా ముగిస్తున్నారని అన్నారు. యువతలో మార్పు రావాలంటే చదువు తో పాటు ఆటలల్లో కూడా రాణించాలని ప్రయత్నంలో భాగంగా శ్రీ ఛత్రపతి శివాజీ వంటి మహనీయుల పేరు మీద ఉన్న యూత్ అసోసియేషన్ ద్వారా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వల్ల యువతలో నాయకత్వ లక్షణాలు, దేశభక్తి క్రమశిక్షణ పెరుగుతాయని యువత ఖాళీ సమయాల్లో క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సర్పంచ్ సాంబయ్య యువతకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి యూత్ అధ్యక్షుడు జోగుల సంపత్, ఉపాధ్యక్షుడు బేతి ప్రసన్న, ప్రధాన కార్యదర్శి సట్ల అనిల్ గౌడ్, కోశాధికారి పెందోట మహంత్, గోపాల్, మంద శ్రీకాంత్, లవన్, శివాజీ, అఖిల్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రిలో భారీ అక్రమాలు.. ప్రెసిడెంట్ పెత్తనం..!?

**- ప్రైవేట్ ఆస్పత్రులకు "రెఫరల్"గా ప్రభుత్వ దవాఖానా..!**

**- ప్రభుత్వ ఆస్పత్రిలో అక్రమాలపై కౌన్సిలర్ గళం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా మెడికల్ కాలేజీలో, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, ఎంసీహెచ్ హాస్పటల్‌లో పనిచేస్తున్న వైద్యులు, ప్రొఫెసర్లు తూతూమంత్రంగా పనిచేస్తూ ప్రభుత్వ ఆస్పత్రి నుంచి ప్రైవేటు ఆస్పత్రులకు రెఫర్ చేస్తూ అధిక డబ్బులు వసూలుచేస్తున్నారని, అదేవిధంగా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్, సానిటేషన్ సిబ్బందిని అన్నీ తానై ఒక ప్రెసిడెంట్ పెత్తనం చెలాయిస్తు ఆస్పత్రులను భ్రష్టు పట్టిస్తున్నారని, బ్లడ్‌బ్యాంక్‌లో కూడా అక్రమ నియామకాలు జరిగాయని స్థానిక కౌన్సిలర్ మారబోయిన పాండు గళం విప్పారు.....

జనగామ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి (ఎంసీహెచ్)లో జరుగుతున్న అక్రమాలు, వైద్యుల నిర్లక్ష్యంపై 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈమేరకు బుధవారం ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఒక సమగ్ర వినతిపత్రాన్ని పంపించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందాల్సిన వైద్యసేవలు ప్రైవేట్ వ్యక్తుల జేబులు నింపుతున్నాయని ఈసందర్భంగా ఆయన ఆరోపించారు.

**- ప్రైవేటు ఆస్పత్రులకు రిఫరల్ అడ్డాగా ప్రభుత్వ దవాఖానా..!**

మెడికల్ కాలేజీ ఏర్పడిన తర్వాత జనగామలో ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయని, దీని వెనుక ప్రభుత్వ వైద్యులహస్తం ఉందని కౌన్సిలర్ ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యం అందించకుండా, తూతూమంత్రంగా చూసి ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని, తద్వారా పేద ప్రజల నుండి భారీగా డబ్బులు వసూలు చేస్తూ ఆసుపత్రిని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



**- నిర్వహణలో భారీ అక్రమాలు " ప్రెసిడెంట్ " పెత్తనం..?**

ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్స్, శానిటేషన్ సిబ్బంది నియామకాల్లో పారదర్శకత లేదని, ఒక వ్యక్తి " ప్రెసిడెంట్ " పేరుతో అన్నీ తానై నడిపిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. టెండర్లు పిలవకుండానే నియామకాలు జరుగుతున్నాయా...? అని ఆయన ప్రశ్నించారు. అలాగే, ఆసుపత్రిలో పరిశుభ్రత లోపించిందని, రోగులకు నాణ్యమైన భోజనం అందడం లేదని ఫిర్యాదు చేశారు.

**- మంత్రికి విన్నవించిన ప్రధాన డిమాండ్లు..:**

మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, డాక్టర్ల నెలవారీ హాజరు పట్టికను బహిర్గతం చేయాలని,ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రైవేట్‌కు రిఫర్ చేస్తున్న వైద్యులపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది నియామకంపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని,

చిన్న పిల్లలకు మెరుగైన వైద్యం అందేలాచూసి, అనవసరంగా హైదరాబాద్‌కు రిఫర్ చేయడాన్ని అరికట్టాలన్నారు. అదేవిధంగా జనగామ ఏరియా ఆస్పత్రిలో ఉన్న బ్లడ్ బ్యాంక్‌లో ఉన్న ఉద్యోగ నియామకాలు కూడా అక్రమంగా జరిగియాని ఆరోపించారు. జనగామ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా జిల్లా కలెక్టర్, హెల్త్ డైరెక్టర్ తక్షణమే స్పందించి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ మారబోయిన పాండు డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తోపాటు డీఎం అండ్ హెచ్‌ఓ కార్యాలయాలలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పారదర్శక ఓటరుజాబితా కోసమే ఎస్ఐఆర్ ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మాస్టర్ ట్రైనర్లు (తహసీల్దార్‌లు రఘునాథపల్లి, చిల్పూర్) ద్వారా తహసీల్దార్‌లకు, నియోజకవర్గ స్థాయి ట్రైనర్లకి ఎస్ఐఆర్ పై బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా స్వచ్ఛత, పారదర్శకతకోసం ఇంటెన్సివ్ రివిజన్ అత్యంత ముఖ్యమని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణ, చనిపోయిన వారి పేర్లను తొలగించడం తదితర పనులు ఖచ్చితత్వంతో క్షేత్రస్థాయిలో చేయాలిసి ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్‌లో భాగంగా ఎన్యుమరేటర్ అప్లికేషన్ పైన బీఎల్ఓ లు పూర్తి అవగాహన కలిగి ఉండి ఓటర్లకి అందులో ఉన్న వివరాలను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపిరాం, వెంకన్న, తహసీల్దార్‌లు, ఎలక్షన్ డిటి పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులు ప్రణాళిక ప్రకారం సిద్ధంకావాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

*జనగామ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :*

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారంగా సిద్ధంకావాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సూచించారు. బుధవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా జనగామలోని మైనార్టీ సంక్షేమ గురుకులాన్ని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా స్టాఫ్‌రూమ్‌ను తనిఖీచేశారు. అనంతరం పదవ తరగతి విద్యార్థుల దగ్గరకు వెళ్లి మాథ్స్ పరీక్షకు ఏ విధంగా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. మాథ్స్ లోని కొన్ని అంశాలని కలెక్టర్ స్వయంగా విద్యార్థులకు బోధించారు. కిచెన్ రూమ్‌లోకి వెళ్లి వంటసామాగ్రిని చూసి అన్నీ తాజాగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు. మెనూప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారా అని ఆరాతీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చుట్టుపరిసరాలు ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా పెట్టుకోవాలని, అలాగే టాయిలెట్స్, విద్యార్థుల గదులుకూడా శుభ్రంగా పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం శామీర్‌పేట గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంటికి జరిగిన ఖర్చు, నిర్మాణం జరిగిన తీరును వారిని అడిగి స్వయంగా తెలుసుకున్నారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ విక్రమ్, హౌసింగ్ పీడీ మాతృనాయక్ పాల్గొన్నారు.



# సిద్దేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.59లక్షలు

*బచ్చన్నపేట, మార్చి 25 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొడ్వటూరులోని స్వయంభు శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.3,59,197 సమకూరినట్లు ఈఓ చిందం వంశీ తెలిపారు. 2026, జనవరి 04 నుండి మార్చి 24వ తేదీ వరకు భక్తులు హుండీలో సమర్పించిన 80రోజుల కానుకల ఆదాయాన్ని ఆలయ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి ఓం నమశివాయ, గ్రామసర్పంచ్ నీల కవిత మురళి, ఉప సర్పంచ్ దయాకర్‌రెడ్డి, మాజీ దేవస్థానం డైరెక్టర్ నిమ్మ కరుణాకర్‌రెడ్డి, సదాశివుడు, మహాశివుడు, ఆలయ సిబ్బంది జూనియర్ అధికారులు శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, సిబ్బంది భాను ప్రకాష్ రెడ్డి, మహబూబాబాద్ శ్రీ లక్ష్మీవెంకటేశ్వర సేవాసమితి అర్చకులు మహిళలు, గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.



## జనగామ వార్త

# రాజీ మార్గమే.. రాజ మార్గం...

**- 28న జరిగే జాతీయ లోక్‌అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ**

*జనగామ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :*

ఈనెల 28 (శనివారం) జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా కోర్టులో పెండింగ్ కేసులలో ఉన్న కక్షదారులు సద్వినియోగంచేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ, న్యూఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికారి సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు



ఈనెల 28న జనగామ జిల్లాలోని అన్ని కోర్టులలో లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు, కోర్టునందు పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునే వేదిక ఈ లోక్ అదాలత్ అని సూచించారు. లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కరించబడినట్లయితే వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుందన్నారు. ఈ లోక్ అదాలత్ ల ద్వారా సమయం, డబ్బు వృథా కాకుండా ఉంటుందని, జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ నాలుగు బెంచులను వేయడం జరిగిందని, మొదటి బెంచ్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ, బెంచ్ మెంబర్గా కె.సునీత రాణి (న్యాయవాది), రెండవ బెంచ్ సీనియర్ సివిల్ జడ్జ్ ఈ సుచరిత, బెంచ్ మెంబర్‌గా బి.స్వప్న (న్యాయవాది), మూడవ బెంచ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి.శశి, బెంచ్ మెంబర్గా కే.పుష్ప (న్యాయవాది), నాలుగవ బెంచ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే.సందీప్, బెంచ్ మెంబర్గా ఇట్టబోయిన జోష్ణ (న్యాయవాది) ఉంటారన్నారు. జనగామ జిల్లాలోని కక్షదారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

# హెల్మెట్ ధరించండి... ప్రాణాలు కాపాడుకోండి..

**- డీసీపీ రాజమహేంద్రనాయక్**

*కొడకండ్ల, మార్చి 25 ప్రభాతవార్త :*

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రాణాలు కాపాడుకోండి అని జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా డీసీపీ కొడకండ్ల మండలకేంద్రంలో బుధవారం వాహనదారులకు మహబూబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామనికి చెందిన శివజ్యోతి ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ షాప్ యజమాని తాటికొండ సంపత్ సహకారంతో హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించడం వల్ల చాలా సందర్భాల్లో ప్రాణాపాయం నుండి బయట పడే అవకాశం ఉంటుందన్నారు. వాహనం నడిపే సమయంలో ఇంట్లో మన ఆత్మీయకుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు పెట్టుకోవాలని, అతివేగం పనికిరాదన్నారు. మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్ రెడ్డి, కొడకండ్ల ఎస్ఐ చింత రాజు, కొడకండ్ల గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్, ఏఎస్ఐ రమేష్‌గౌడ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాని ఖండిస్తున్నాం

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త

పశ్చిమాసియాలో యుద్ధాన్ని రగిల్చిన అమెరికా,ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని ఖండించింది. గాజా, వెనిజులాపై దాడులకు పాల్పడి, తదనంతరం ఇరాన్‌పై యుద్ధానికి దిగిన అమెరికా, ఇజ్రాయిల్ తాజాగా క్యూబాపై కన్ను వేయడాన్ని కూడా సిపిఎం పార్టీ వ్యతికేస్తుందని అన్నారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు.సిపిఎం నర్సంపేట పట్టణ మండల పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ గ్యాస్ ధరతో పాటూ నిత్యావసరాల ధరలు తగ్గించాలని, గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా అందరికీ అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఇరాన్‌పై అమెరికాఇజ్రాయిల్



జరుపుతున్న యుద్ధం మన జీవితాలపై పెను ప్రభావాన్నే చూపుతోందని. కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పరిస్థితులను అంచనా వేయడంలో,అవసరమైన చర్యలు తీసుకోవడంలో విఫలం కావడంతో, చిన్న చిన్న గ్రామాల్లో కూడా గ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడింది. అంతేకాకుండా, ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్ ధరలను పెంచేసింది. ఫలితంగా కూరగాయలు, బియ్యం, ఇతర నిత్యావసరాల ధరలు పెరిగిపోయి మనపై భారాన్ని పెంచాయి. ఇరాన్‌పై జరుగుతున్న దాడుల్లో ఆ దేశ కీలక నేతలతో సహా వేలాదిమంది మరణించారు. వారి దురాక్రమణలో అన్నింటికంటే అమానవీయమైన సంఘటన అంటే పాఠశాలపై దాడి జరపడం, ఆ దాడిలో 160మందికి పైగా విద్యార్థినులు, టీచర్లు మరణించారు.ఇరాన్‌పై దాడికి ముందు, గాజాపై ఇజ్రాయిల్, అమెరికా ఊచకోతకు పాల్పడ్డాయి. వెనిజులా అధ్యక్షుడు మదురో దంపతులపై అమెరికా దాడి చేసి, వారిని కిడ్నాప్ చేసింది. భారత నావికాదళం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ నౌకపై బాంబుదాడులకు పాల్పడ్డారు. క్యూబాపై ఆర్థిక దిగ్బంధనాన్ని అమెరికా మరింత ఉధృతం చేసిందన్నారు.గ్యాస్ ధర తగ్గించాలని, అవసరంలో వున్న వారందరికీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో వుండేలా చూడాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు, సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు మలహలరావు కందికొండ రాజు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి గడ్డమీద బాలకృష్ణ , కత్తి కట్టయ్య, సూరయ్య, ఎండి ఫరీదా వజ్జంతీ విజయ, ఉదయగిరి నాగమణి, బిట్ర స్వప్న కొలకోట అనిలు, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

# డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ శివారులోని మెడికల్ కాలేజ్ సమీపంలో గల డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్,మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ప్రధాన రహదారి మీదకి వచ్చిన చెత్తాచెదారంను జెసిబి సహాయంతో క్లియర్ చేయించడం జరిగింది.ప్రజల రాకపోకలకు అంతరాయలేకుండా,దుర్వాసన,అనారోగ్య సమస్యలు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం అని డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేయాలని,పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని,చెత్తను సకాలంలో తరలించి,శాస్త్రీయంగా నిర్వీర్యం చేయాలని,ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగకుండా,డంపింగ్ యార్డ్ వద్ద సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్య కార్మికులు క్రమం తప్పకుండా విధులు నిర్వహించాలని సూచించారు.వారి వెంట మున్సిపల్ కౌన్సిలర్స్ మాదాసి రవి,అయూబ్ ఖాన్,పొన్నాల మనిషా ప్రకాష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాట ప్రభాకర్,కీసర వెంకటేశ్వర్లు,మున్సిపల్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బలహీనపడుతూ రాబోయే రోజుల్లో ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేయడం కోసం మోడీ ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలు చేయడంలో భాగంగానే బీపీజీ రాంజీ పథకాన్ని తీసుకురావడం ఆ కుట్రలో భాగమేనని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య మోడీ ప్రభుత్వం పై ధ్వజమెత్తారు.బుధవారం నర్సంపేట మండలంలోని గురజాల గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి వారికున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది.కూలీలు వేతనాలు రావడం లేదని సరైన కూలీ గిట్టుబాటు కావడం లేదని మంచినీళ్ల సౌకర్యం గాయాలయితే పట్టించుకున్న వారే లేరని టెంట్లు పనిముట్లు ఇచ్చేవారే కరువయ్యారని గతంలో లాగా ఈ పని లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్యలను విన్నవించుకున్నారు.అనంతరం నాగయ్య మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న పనైనా చూపండి తిండి అయినా పెట్టండి అనే నినాదంతో వ్యవసాయ కార్మిక సంఘం ఇతర వామపక్ష సంఘాలు పోరాటాలు జరిపిన ఫలితంగా 2005లో వామపక్షా మద్దతుతో ఉపాధి హామీ సర్తాన్ని సాధిస్తే 2014 నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీకి రోజురోజు బడ్జెట్లో కోతలు విధిస్తూ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటటువంటి చర్యలకు కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పూనుకుందని ఈ దేశంలోని కోట్లాదిమంది ఉపాధి కార్మికుల బ్రతుకులను అపహాస్యం చేసేటటువంటి చర్యలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నదని ఉపాధి హామీ పనిచేస్తే అనేక రకాలైన ఆంక్షలు కూలీలపై పెడుతూ వద్దస్తమానం పనిచేస్తే 100 నుండి 150 రూపాయలకు కూడా కూలి గిట్టుబాటు కావడం లేదని ఇలాగైతే కుటుంబాల్లోనే తమ పిల్లలకు చదువులు వైద్యం ఇతర అనేక సౌకర్యాలకు చాలీచాలని వేతనాలు సరిపోతాయా అని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, జిల్లా అధ్యక్షులు నమిండ్ల స్వామి, జిల్లా ఉపాధ్యక్షురాలు మొగులూరు శారద, మర్ద నరసమ్మ కళావతి, మరిపెద్ది వెంకన్న, మజ్జిగ అనిత, రజిత పాల్గొన్నారు.



# నర్సంపేటలో ఉన్న వేద స్కానింగ్ సెంటర్‌ను వెంటనే సీజ్ చెయ్యాలి

నర్సంపేట,మార్చి 25,ప్రభాతవార్త



నర్సంపేటలో ఉన్న వేద స్కానింగ్ సెంటర్‌ను వెంటనే సీజ్ చెయ్యాలి అని మాజీ సర్పంచ్ టిజిపి వరంగల్ జిల్లా అధ్యక్షులు మోడెం విద్యాసాగర్ డిమాండ్ చేశారు.బుధవారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సూపర్డెంట్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది.వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన ఒక మేజర్ గ్రామ పంచాయతీలో నివసిస్తున్న 17 సంవత్సరాల మైనర్ యువతికి సంబంధించి నర్సంపేటలోని ఒక ప్రైవేట్ స్కానింగ్ సెంటర్‌లో జరిగిన సంఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఇటీవల ఆ యువతికి కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను నర్సంపేటలోని ఒక ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్లగా,అక్కడి వైద్యుల సూచన మేరకు వేద స్కానింగ్ సెంటర్‌లో పరీక్షలు చేయించగా,అక్కడి డాక్టర్ గర్భం ఉందని తప్పుడు నివేదిక ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ నివేదికతో కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారు.అనంతరం మరింత స్పష్టత కోసం వరంగల్‌లోని మరో స్కానింగ్ సెంటర్‌లో పరీక్షలు చేయించగా,ఆ యువతికి గర్భం లేదని నిర్ధారణ కావడంతో మొదటి నివేదిక తప్పుడు అని తేలింది.ఈ సంఘటన వల్ల యువతి మరియు ఆమె కుటుంబం తీవ్రంగా బాధపడటంతో పాటు సామాజికంగా కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు.తప్పుడు నిర్ధారణ వల్ల ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ నేపథ్యంలో సంబంధిత స్కానింగ్ సెంటర్ మరియు డాక్టర్‌పై పూర్తి స్థాయి విచారణ జరిపించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము.భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆరోగ్య శాఖ కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.ఈ కార్యక్రమములో దండు రాజు,గోర్లేన వంశీ,కత్తి చెందు,గిన్నె భాస్కర్,ప్రశాంతి,సంధ్య,మోనిక,సూరమ్మ,సుమలత పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రేబల్లె ప్రాథమిక పాఠశాలలో ఇటీవల పీజీ గురుకుల పాఠశాల ఫలితాల్లో నాల్గవ తరగతి చదువుతున్న తిక్క వర్షిత్, సుభాష్ 81 మార్కులు పొంది నర్సంపేట గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందాడన్నారు. అనంతరం విద్యార్థులను శాలువాలతో సన్మానం చేశారు. వేములపల్లి శ్రీహర్ష 75 మార్కులు పొంది ఒద్దరు విద్యార్థులు ఒకే గురుకులంలో సీట్లు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్య అందేవిధంగా చూస్తామన్నారు. ప్రతి విద్యార్థికి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయినాథ్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాంపెల్లి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఫోటో గ్రాఫి సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ కార్యవర్గంలో మండ కార్తీక్‌కి చోటు

నర్సంపేట,మార్చి25,ప్రభాతవార్త



రాష్ట్ర కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశంలో జిల్లా కమిటీ అనుమతి మేరకు రాష్ట్ర అధ్యక్షులు మరియు కమిటీ చేతుల మీదుగా మండ కార్తీక్ గౌడ్‌కు రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా పత్రాన్ని అందించడం జరిగింది.వివరాల్లోకి వెళ్ళగా చేన్నారావుపేట మండల అసోసియేషన్ అధ్యక్షులుగా,గతంలో నర్సంపేట డివిజన్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా,రెండు సంవత్సరాలుగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించినటు వంటి మండ కార్తీక్ గౌడ్‌కు రాష్ట్ర సంఘం గుర్తించి జిల్లా సంఘం అనుమతితో రాష్ట్ర కార్యవర్గంలోకి అవకాశం కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గం లోకి చోటు కల్పించినందుకు సహకరించిన రాష్ట్ర,జిల్లా,డివిజన్,మండల ఫోటో గ్రాఫర్లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,నాకు ఇచ్చినటు వంటి బాధ్యతను నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# దుగ్గొండి ఎంఆర్వోగా ముస్కు సమ్మక్క

దుగ్గొండి, మార్చి 25, ప్రభాతవార్త



దుగ్గొండి ఎంఆర్వోగా ముస్కు సమ్మక్క విధుల్లో బుదవారం చేరారు. హన్మకొండ జిల్లాలో సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌లో డిప్యూటి తహసీల్దార్‌గా పనిచేశారన్నారు. పదోన్నతిలో దుగ్గొండి తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంఆర్వో రాజేశ్వర్‌రావు భూపాలపల్లి జిల్లాకు వెళ్లాడన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. రైతుల సమక్షంలో విద్యార్థుల సర్టిఫికెట్లను త్వరగా అందేవిధంగా చేస్తామన్నారు.

# సింగరేణి లో రాజకీయ జోక్యం తగదు

**మెడికల్ ఫిట్ అయిన**

**300 మందికి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలి**

**ఏఐటీయూసీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి**

**వాసిరెడ్డి సీతారామయ్య,రాజ్ కుమార్**

**భూపాలపల్లి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త**



సింగరేణిలో రాజకీయ జోక్యం ఎక్కువైందని, రాజకీయ జోక్యం వల్లనే సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని శాశ్వత వేజ్ బోర్డు సభ్యులు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ లు అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి కార్మిక హక్కుల సాధన పరిరక్షణ కోసం ఈనెల 18న గోలేటిలో ప్రారంభమైన సేవ్ సింగరేణి బస్సు జాతా యాత్ర భూపాలపల్లికి చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో బస్ జాత బృందానికి ఏఐటీయూసీ ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా జిల్లా కేంద్రంలోని సి ఆర్ నగర్ బాంబుల గడ్డ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా ఫైవ్ ఇంక్లైన్ క్రాస్ నుండి అంబేద్కర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లో సీతారామయ్య, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ.. సింగరేణి లో మెడికల్ బోర్డులో పాత విధానంలోనే నిర్వహించాలని, కార్మికుల చిరకాల కోరిక అయిన సొంత ఇంటికాలను యాజమాన్యం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదే విదంగా స్ట్రక్చర్ కమిటీ మీటింగులో ఒప్పుకున్న నిర్ణయాలను అమలు చేయాలన్నారు. విజిలెన్స్ కేసులను త్వరగా విచారించాలని కోరారు. కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ సమస్యలను పరిష్కరించాలని వివరించారు. కరోనా సమయంలో వివిధ కారణాలతో డిస్మిస్ అయిన కార్మికులకు మరొక అవకాశం కల్పించాలన్నారు. ఇటీవల కాలంలో మెడికల్ ఫిట్ అయిన 300 మందికి త్వరగా పోస్టింగ్ ఇవ్వాని,క్లర్క్ పోస్టులకు వెంటనే పరీక్ష నిర్వహించాలని తెలిపారు.సింగరేణికి రావలసిన రాష్ట్ర ప్రభుత్వ బాకాయిలు 51 వేలకోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. 30న జరిగే జాతను పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ డిప్యూటీ సెక్రటరీలు వీరభద్రయ్య, వైవి రావు, ముష్కె సమ్మయ్య,మడ్డి ఎల్లయ్య , ఏ ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీలు గురిజేపల్లి సుధాకర్ రెడ్డి, ఆసిఫ్ పాషా, జి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్, రవికుమార్,తోట రామచందర్, ఐపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్, బ్రాంచ్ నాయకులు నూకల చంద్రమోళి, తాళ్ల పోచం, కరీముల్లా, ఎల్ శంకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ జి సి కార్యక్రమాలు

**మొగుళ్లపల్లి, మార్చి25, ప్రభాత వార్త:**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ గ్రీన్ కారప్స్ కార్యక్రమం లో భాగంగా "మిల్లెట్స్ సలాడ్స్ వర్క్ షాప్ మరియు సీడ్ బాల్ తయారీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ జి సి కోఆర్డినేటర్ ఎం రాజు విద్యార్థులకు పౌకాహారం ప్రాముఖ్యత, ముఖ్యంగా మిల్లెట్స్ (సిరిధాన్యాలు) వినియోగం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వివిధ రకాల సలాడ్స్ తయారీ నేర్చుకుని, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లను పెంపొందించుకోవాలన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకం మరియు వాటి ఆవశ్యకత తెలియజేస్తూ సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, విత్తనాలను మట్టితో కలిపి సీడ్ బాల్స్ తయారు చేశారు. ఈ సీడ్ బాల్స్ ను ఖాళీ ప్రదేశాల్లో నాటి, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించేందుకు సిద్ధమయ్యారు. ఉపాధ్యాయులూ వెంకన్న, సురేందర్, కళ్యాణి.అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ విజయభాస్కర్ ఎన్ జి సిఅధికారి రాజయ్య, మజార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పెట్రోల్, డీజిల్ కొరతలేదు

**సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను నమ్మొద్దు**

**రేగొండ ఎస్సై డి సుధాకర్**

**రేగొండ మార్చి 25 ప్రభాతవార్త :**

మండలంలో డీజిల్, పెట్రోల్ కొరతలేదని ఎస్సై డి సుధాకర్ తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్ ఆదేశాల మేరకు మండలంలోని పెట్రోల్ బంకులను ఎస్సై డి సుధాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల యజమానులను వివరాల అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంకుల్లో డీజిల్, పెట్రోల్ కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని ప్రజలకు సూచించారు. వదంతులను నమ్మి పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి ఎక్కువ తక్కువ డీజిల్, పెట్రోల్ కొట్టించుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వదంతులు సృష్టించే వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను భయబ్రాంతులకు గురిచేయొద్దని తెలిపారు.

## మృత కుటుంబానికి కోటి ప్రమాద బీమా పంపిణీ

**భూపాలపల్లి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త**



భూపాల పల్లి పట్టణంలోని మంజూర్ నగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్బిఐ బ్యాంక్ ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సింగరేణి సెక్యూరిటీ గార్డ్ నేరుపాటి మొగిలి కుటుంబ సభ్యులకి ఎస్బిఐ బ్యాంక్ శాలరీ అకౌంట్ ఇన్సూరెన్స్ ద్వారా లభించిన కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కుని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణిలో మాత్రమే కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందని వారు తెలిపారు. అలాగే భూపాలపల్లి ఏరియాలో ఇంక 60 మంది ఉద్యోగులు ప్రమాద బీమా సౌకర్యం కల్పించని బ్యాంక్ లలో శాలరీ అకౌంట్ వుందని కావున కార్మికులు ప్రమాద బీమా అధిస్తున్న ఎస్‌బిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్ లలో ఈ యొక్క కార్పొరేట్ శాలరీ ఇన్సూరెన్స్ స్కీమ్ లో తమ అకౌంట్ ని మార్చుకోగలరని సూచించారు. గనులు మరియు డిపార్ట్మెంటల్ వారిగా ఇంకా ఖాతాలు మార్చుకోవాల్సిన వారి సంఖ్య డిపార్మెంట్ లలో 12, కేటీకే 1 ఇంక్లైన్ 12, కేటికే 5 ఇంక్లైన్,09, కేటికే 6 ఇంక్లైన్13, కేటీకే 8 ఇంక్లైన్08, కేటీకే ఓసిపి 06 గురు ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, కావూరి మారుతి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, గుర్తింపు సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్, ప్రాతినిధ్య సంఘం ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీజీ సెట్ లో చైతన్య భారతి విద్యార్థుల ప్రతిభ

**భూపాలపల్లి రూరల్, మార్చి 25, ప్రభాతవార్త**



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన చైతన్య భారతి పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు ఇటీవల నిర్వహించిన పీజీ సెట్ లో 31 మంది సీట్లు సాధించడం జరిగిందని ఆ పాఠశాల కరస్పాండెంట్ పింగిలి దేవేందర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు సీట్ల సంపాదించడం పట్ల ప్రిన్సిపాల్ వనజ, డైరెక్టర్స్ బిక్షపతి, రాజు రెడ్డి, ఉపాధ్యాయులు సమ్మయ్య, అశోక్ లు హర్షం వ్యక్తం చేశారు.

**జయశంకర్ వార్త**

**భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు**

## కొడవటంచ హుండీ ఆదాయం 25.10 లక్షలు

**రేగొండ మార్చి 25 ప్రభాతవార్త :**



శ్రీ కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి జాతర హుండీ ఆదాయం రూ.25 లక్షల 10 వేల 105 వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మహేష్ తెలిపారు. మంగళవారం మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో స్వామివారి హుండీ లెక్కింపును నిర్వహించారు. రూ.23 లక్షల 12 వేల 442 నోట్లు, రూ. ఒక లక్ష 97 వేల 663 నాణాలు వచ్చినట్లు తెలిపారు. 28 గ్రాముల 500 మిల్లి గ్రాములు మిశ్రమం బంగారం, ఒక కేజీ 330 గ్రాముల మిశ్రమ వెండి వచ్చినట్లు తెలిపారు. హుండీలో వచ్చిన విదేశీ నోట్లను తిరిగి హుండీలో వేయడం జరిగిందని కార్యనిర్వాహణాధికారి మహేష్ తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షకులు అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ సావటి మొగిలి, వీఆర్వో రవీందర్, మాజీ సర్పంచ్ పంబ శ్రీనివాస్, గ్రామ ప్రజలు సంపత్ రావు, కోటేశ్వర రావు, పబ్బ సమ్మయ్య, పబ్బ ఓదేలు, జోగేందర్, రవీందర్, పోలీసులు, భజన బృందం సభ్యులు పాల్గొన్నారు.

## చెంచుపల్లి రోడ్డుకు మోక్షం ఎప్పుడో ?

**శంకుస్థాపన చేసి ఆరు నెలలు**

**కావస్తున్న పనులు చేపట్టని కాంట్రాక్టర్**

**ఇబ్బందులు పడుతున్న గిరిజనులు**

**రేగొండ మార్చి 25 ప్రభాతవార్త :**



రేగొండ మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న చెంచుపల్లి రోడ్డు నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపన చేసి ఆరు నెలలు కావస్తున్న రోడ్డు నిర్మాణాన్ని కాంట్రాక్టర్ చేపట్టలేదు. దీంతో చెంచుపల్లి వాసులు మా రోడ్డు నిర్మాణం ఎప్పుడు జరుగుతుందోనంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలోని జగ్గయ్యపేట రోడ్డు నుండి చెంచుపల్లి వరకు ఉన్న రోడ్డు గుంతల మయంగా మారింది. నాలుగు, ఐదు సంవత్సరాల నుండి చెంచుపల్లి లో నివసించే గిరిజనులు రోడ్డు గుంతల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. చెంచుపల్లిలో తెలంగాణ మొట్టమొదటి శాసనసభాపతి, ఎమ్మెల్సీ, ప్రతిపక్షనేత సిరికొండ మధుసూయనాచారి వ్యవసాయ గోదామును నిర్మించారు. ఈ గోదాముకు నిత్యం ధాన్యం లారీలు వెళుతుంటాయి. గుంతల మయంగా మారిన ఆ రోడ్డుపై లారీలు వెళ్లలేక ఇబ్బందులు గురవుతున్నాయి. ఒక్కోసారి రోడ్డుపైనే ఆగిపోతున్నాయి. రోడ్డుకు ఇరుపక్కల పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డుపైకి రావడంతో వాహనాలు వెళ్లలేని దుస్థితి దాపరించింది. కాగా 2025 పదో నెలలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పందించి సిఆర్ఎఫ్ నిధుల నుండి 50 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. రోడ్డు నిర్మించేందుకు ఓ కాంట్రాక్టర్ టెండర్ చేజెక్కించుకున్నారు. శంకుస్థాపన చేసిన వెంటనే సదరు టెండర్ దారుడు జెసిబి సాయంతో రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్లను కొంత దూరం తొలగించాడు. రెండు రోజుల్లో రోడ్డు నిర్మాణానికి వచ్చిన జెసిబి వాహనాలు వెంటనే అక్కడినుండి మాయమయ్యాయి. శంకుస్థాపన చేసి ఆరు నెలలు కావస్తున్న సదరు కాంట్రాక్టర్ ఇప్పటివరకు జాడలేదని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చెంచుపల్లి కి రోడ్డు నిర్మించాలని చెంచుపల్లి వాసులు కోరుతున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మరోసారి స్పందించి తమ ఊరికి రోడ్డు నిర్మించేలా చూడాలని, సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వార్షిక రుణ ప్రణాళిక వివిధ రంగాలకు సంబంధించి రూ.4830.32కోట్ల లక్ష్యంగా నిర్ణయించగా 2025 డిసెంబర్ నాటికి 75.15శాతం వివిధ రుణసహాయం అందించినట్లు తెలిపారు. రైతులకు రుణ లక్ష్యాలు చేరుకోవడంలో మరింత పురోగతి సాదించాల్సి ఉందన్నారు. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆర్థికంగా తొడ్పాటునిచ్చే ప్రణాళికలు ఉంటే వాటిని పరిశీలించాలని, ఏజెన్సీ ప్రాంత ప్రజలకు బ్యాంకర్లు ఆర్థిక తొడ్పాటు అందించాలన్నారు. అదేవిధంగా ముద్ర లోన్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆసక్తి ఉన్న వారికి సొలార్ ప్లాంట్ నిర్మాణానికి, ఎలక్ట్రిక్ వెహికల్స్ కొరకు సబ్సిడీ పొందే విధంగా లోన్లు అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో నాబార్డ్ అధికారి రవి, ఎల్‌డీయం యాదగిరి, డీఆర్‌డీవో మధుసూదనరాజు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వరి, ఆయిల్‌ఫామ్ సాగులో ప్రొత్సాహకాలపై అవగాహన

**బయ్యారం,మార్చి25,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట రైతు వేధికలో రైతులకు వరి రకాలు, ఆయిల్ ఫామ్ సాగు ప్రొత్సాహంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రస్తుత కాలానికి అనుకూలమైన అధిక దిగుబడి ఇచ్చే వరి రకాల ఎంపిక, విత్తనాల నాణ్యత, సమగ్ర పద్ధతుల్లో సాగు విధానాలు గురించి వ్యవసాయ అధికారి కే.రాజు వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా రైతులకు లభించే లాభాలు, సాగు విధానం, ప్రభుత్వ ప్రొత్సహకాల గురించి సమగ్రంగా తెలిపారు. ఆత్మ కమిటీ డైరెక్టర్ అమృతరెడ్డి ప్రసంగిస్తూ వరి రకాల ఎంపికలో జాగ్రత్తలు పాటించడం, ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా ఆదాయం పెంపు అవకాశాలను వివరించారు. ఈ సమావేశంలో ఉద్యానవన అధికారి శాంతిప్రియ, ఆయిల్‌ఫామ్ ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్, ఏఈఓ, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు

**-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి**

**బయ్యారం,మార్చి25,ప్రభాతవార్త:**



సేవాలాల్ సేన లంబాడీల ఐక్యవేధిక లంబాడి హక్కుల పోరాట సమితి అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాలో పాల్గొనే మమ్మల్ని ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి భూక్య రవినాయక్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మా గిరిజనులకి ఇచ్చిన అన్ని హామిలను అమలు చేయాలని సేవాలాల్ మహారాజ్ గుడిని హైద్రాబాద్ లోనే నిర్మించాలని తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడం అన్యాయమని, కనీసం మా గొడును తెలిపే హక్కు మాకు లేదా అని అక్రమ అరెస్ట్‌లతో మా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అరెస్ట్ అయిన వారిలో లంబాడీల ఐక్యవేధిక మండల అధ్యక్షుడు జరుప్పుల శ్రీనునాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు తేజావత్ రవీందర్ నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ మండల అద్యక్షుడు నరేష్‌నాయక్, జిల్లా నాయకులు ఇస్లావత్ అభిరాంనాయక్‌లు ఉన్నారు.

## అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు

**మహబూబాబాద్ టౌన్,మార్చి25,ప్రభాతవార్త:**



అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాలను ఆపలేరని సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ సేవాలాల్ వెంకన్న అన్నారు. సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్‌నాయక్ పిలుపు మేరకు అన్నిసంఘాల ఆధ్వర్యంలో హైద్రాబాద్ ఇందిరాపార్క్‌కు వెళ్తున్న క్రమంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గిరిజనులకు ఇచ్చిన హామిలు అమలు చేయాలని, సేవాలాల్ మహరాజ్ గుడిని హైద్రాబాద్‌లో నిర్మించాలని తలపెట్టిన ధర్నాను అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు. అరెస్ట్ అయిన వారిలో మోతిలాల్‌నాయక్, సురేష్‌నాయక్, నందులాల్‌నాయక్, రాంబాబు, నరేందర్ తదితరులు ఉన్నారు.

## వైద్యఆరోగ్య మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఐక్యవేదిక నాయకులు

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి25,ప్రభాతవార్త:**



రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా బుధవారం డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సర్వీసెస్ బిల్లుకు ఆమోదం తెలుపడంతో ఐక్య వేధిక నాయకులు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1986లో ఏర్పాటైన వైద్యవిధాన పరిషత్‌ను రద్దు చేసి దాని స్థానంలో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ సీర్వసెస్ బిల్లును ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పోరాటం ఇప్పటి ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకొని అమలు చేయడం సంతోషకరం అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాల్, ఫస్యూద్దిన్, యాదా నాయక్, డాక్టర్ వినయ్‌కుమార్, మల్లన్న, రావూఫ్, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్‌మర్తి, వీరేశ్‌బాబు, కరుణాకర్, ఆదిలక్ష్మి, పాండు, పరాబ్‌కుమార్, రామారావు, అమృతరావు, శైలజ, క్రిస్టోఫర్, డేవిడ్, శ్రీనివాస్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కోసం క్యూలైన్‌లో బయ్యారం ప్రజలు




**బయ్యారం,మార్చి25,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం లో గ్యాస్ కష్టాలు మొదలైయ్యాయి. గ్యాస్ కొరత ఉండడంతో మండలవ్యాప్తంగా ప్రజలు గ్యాస్ కంపెనీ వద్ద క్యూకట్టాల్సి వస్తుంది. అధికారులు గ్యాస్ కొరతలేదని ప్రకటనలు చేస్తున్నప్పటికీ కమర్షియల్ గ్యాస్ కోసం, ఇంట్లో వాడుకునే వంటగ్యాస్ కోసం అటు వ్యాపారులు, ఇటు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్యాస్ బుక్ చేస్తే రోజుల తరబడి గ్యాస్ కోసం ఎదురుచూడాల్సి వస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు. బయ్యారం మండల కేంద్రంలో రాజరాజేశ్వరి హెచ్‌పిగ్యాస్ ఏజెన్సీ దగ్గర తెల్లవారుజాము నుండి గ్యాస్ కోసం క్యూలైన్లో నిలబడి ఎదరు చూస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా గ్యాస్ కొరత ఉండడంతో తమ కష్టాలు ఎప్పుడు తీరుతాయోనని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. హోటల్ వ్యాపారులు కట్టెల పొయ్యి మీద వంట పదార్థాలు తయారుచేయడం కనిపిస్తుంది. ఎక్కడో యుద్ధం జరిగితే మనకు గ్యాస్ కష్టాలు వచ్చాయని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## వ్యాలిడేషన్ చట్టం-2025ను రద్దు చేయాలి

**గార్ల,మార్చి25,ప్రభాతవార్త:**



భారత ప్రభుత్వం పెన్సన్ విధానంలో తీసుకొచ్చిన వ్యాలిడేషన్ చట్టం-2025 ను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ గార్ల, బయ్యారం మండలాల అధ్యక్షులు గుడి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉమ్మడి పెన్షనర్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలను ధరించి స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దారు శారధకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్‌ను రెండు సమూహాలుగా విడదీసి వ్యాలిడేషన్ చట్టం-2025ను కేంద్రప్రభుత్వం తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. దేశ్యాప్తంగా సమానత్వం, న్యాయం సామాజిక భద్రత కాపాడే విధంగా పెన్షన్ విధానం ఉండాలన్నారు. పెన్షనర్ల మద్య ఆర్థిక వివక్షత తొలగించాలని, పెన్షన్ ఉద్యోగుల హక్కు అని బిక్ష కాదన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు అనంతరాములు, మాలోతు శివ, శ్రీనివాస్, సుశీల, పద్మ, సత్యనారాయణ, నాగేశ్వరరావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు

**గార్ల,మార్చి25,ప్రభాతవార్త:**




ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు సాదించవచ్చని గార్ల మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు అన్నారు. బుధవారం సర్పంచ్ రమ్య అధ్యక్షతన పోచారం రైతువేధికలో ఆత్మ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ రైతులు మూస పద్ధతుల్లో ప్రతి సంవత్సరం ఒకే పంట కాకుండా పంట మార్పిడి పద్ధతులు అవలంభిస్తూ కూరగాయాలు, ఆయిల్‌ఫామ్ వంటి లాభదాయకమైన పంటలు పండిస్తే తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందవచ్చన్నారు. రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ పద్ధతులు, జీవన ఎరవులు వినియోగించుకోవాలని, కాంప్లెక్స్, యూరియా మోతాదుకు మించి వినియోగించాలన్నారు. సాంకేతిక సలహాలు, సూచనల కొరకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు. పంట అవశేషాలను ఎట్టి పరిస్థితుల్లో కాల్చరాదని, భూమిలో కలియదున్నరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ ఇందుర్తి వెంకటరెడ్డి, ఏఈవో పూజిత, రైతులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

**మహబూబాబాద్ టౌన్,మార్చి25,ప్రభాతవార్త:**



వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని బుధవారం మున్సిపాలిటి పరిధిలోని 15వ వార్డులో కౌన్సిలర్ బానోత్ బాబు, టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ బోరు మారమత్తు పనులు చేయించారు. వార్డు పరిధిలోని బిటిఆర్ నగర్, సుందరయ్య నగర్ తండాలో నీటి సమస్య తలెత్తకుండా పాత హ్యాండ్ బోర్లను మున్సిపల్ సిబ్బందితో మరామత్తు చేయించారు. దీంతో కాలనీ ప్రజలు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

## మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్

తొర్రూరు మార్చి 25 ప్రభాత వార్త

కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మునిసిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలని, దానికి ప్రభుత్వ పక్షాన సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు.ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరు కాగా కమిషనర్ వక్కాల శ్యాంసుందర్ బడ్జెట్ వివరాలను చదివి వినిపించారు.ఆదాయ, వ్యయం వివరాలతో పాటు వివిధ పథకాల ద్వారా ఆదాయాన్ని ఆశిస్తూ ఈ ఆర్థిక సంవత్సరంలో రూపొందించిన బడ్జెట్లో ఆదాయం రూ.17.84 కోట్లు కాగా వ్యయం 17.83 కోట్లుగా ఆమోదం తెలిపారు. వివిధ పద్దులపై చర్చించి ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో సభ్యులు అభిప్రాయ పడ్డారు.2026- 27 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.17.84 కోట్లతో ప్రతిపాదించిన బడ్జెట్ కు సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... బడ్జెట్ కు అనుగుణంగా నిధులు సమకూర్చుకొని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలన్నారు. ప్రజలపై భారం పడకుండా ఆదాయాన్ని పెంచుకోవాలని సూచనలు చేశారు.మున్సిపల్ పట్టణ పరిధిలోని ప్రతి వార్డును అభివృద్ధి చేయాలని అందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు, వార్డులలో అంతర్గత అభివృద్ధి పనులు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, రోడ్డు విస్తరణ పనులు, పట్టణ ప్రకృతి వనాల అభివృద్ధి, చెట్లు నాటడం, పచ్చదనం, పరిశుభ్రత పాటించడం, 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా షెడ్యూలు ప్రకారం కేటాయించిన అభివృద్ధి పనులు నిర్వహించాలన్నారు. తమ వార్డు పరిధిలో ఏం జరుగుతు ందనే అంశాలను గమనిస్తూ ఉండాలని, యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ సేవిస్తూ ఎవరైనా తారసపడితే సంబంధిత పోలీస్ స్టేషన్ లో సమాచారం అందించాలని తెలిపారు,ప్రతి పనిని నిర్వహించడానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కౌన్సిల్ సమావేశం ఆమోదం తీసుకొని పనులను ప్రారంభించాలని, పట్టణంలో ఎప్పటికప్పుడు ఉదయమే శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ యొక్క పన్నులను చెల్లించాలని, తద్వారా పట్టణ అభివృద్ధికి తమ భాగస్వామ్యం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ సోమ రజిని, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఇనుగుర్తి సంక్షేమ పాఠశాలలో అస్తవ్యస్తంగా మెస్ నిర్వహణ

### మెస్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి:

### దిశ సభ్యులు బాబురావు డిమాండ్

ఇనుగుర్తి, మార్చి 25, ప్రభాతవార్త:

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పాఠశాలలు అధికారుల నిరక్ష్యాన్లికి నిలువుటద్దంగా మారుతున్నాయి. ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలలో బుధవారం నాడు మహబూబాబాద్ జిల్లా దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మెస్‌లో నెలకొన్న దారుణ పరిస్థితులను చూసి ఆయన తీవ్ర



ఆగ్రహం వ్యక్తం చేశారు. తనిఖీ సమయంలో వంటశాలలో కనీసం మెయిన్ కుక్ లేకపోవడాన్ని గమనించి కాంట్రాక్టర్ పర్యవేక్షణ సైతం శూన్యంగా ఉండటంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. పాత, కొత్త బియ్యాన్ని కలిపి వండటం వల్ల అన్నం ముద్దలు ముద్దలుగా తయారవుతోందని, తినడానికి వీల్లేని ఆ ఆహారం వల్ల విద్యార్థుల ఆరోగ్యం పాడవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ జయ శ్రీతో మాట్లాడి పర్యవేక్షణ విషయంలో తగు సూచనలు చేశారు. సిబ్బంది నిరక్ష్యం వహించకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల మెస్‌లో తక్షణమే అనుభవజ్ఞుడైన మెయిన్ కుక్‌ను నియమించాలి. విధుల్లో నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి లేదా వెంటనే మార్చేయాలి. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. భోజన నాణ్యతను ప్రిన్సిపాల్, వార్డెన్ ప్రతిరోజూ స్వయంగా తనిఖీ చేయాలి. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడితే సహించే ప్రసక్తే లేదని బాబురావు స్పష్టం చేశారు. మెస్ నిర్వహణలో వెంటనే మార్పు రాకపోతే, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఐనా చర్యలు లేకపోతే ఆందోళనకు సైతం సిద్ధమని ఆయన హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు దుంపల సందీప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి: సిఐటియు

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన ఆశాలు

ఇనుగుర్తి, మార్చి 25, ప్రభాతవార్త:

ఆశా వర్కర్లకు నెలకు 18 వేల రూపాయల వేతనాన్ని అందించాలని, ఆశా కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు డిమాండ్ చేశారు. బుధవారం నాడు ఇనుగుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎడ్ల స్వరూప, రాధల నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సమాంశంలో జయరాజు మాట్లాడుతూ.. ప్రజారోగ్య వ్యవస్థకు ఆశా వర్కర్లు వెన్నెముక అని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. వారి సమస్యలను పరిష్కరించడంలో మాత్రం నిరక్ష్యం వహిస్తున్నాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు రూ. 18 వేల వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలోనైనా అందరికీ వేతనాలు వచ్చేవని, ఇప్పుడు కొద్దిమందికి మాత్రమే అకౌంట్లలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఎం. రమ, సిహెచ్. శ్రీలత, బి.వి. లక్ష్మి, జి. రమ, జి. లలిత, కె. మంజుల, ఎం. సుజాత, బి. కవిత, ఎ. రజిత, ఎస్. సునీత, ఎస్. బుజ్జి, ఎల్. సునీత, ఎన్. మల్లికా, బి. విజయ, వి. లలిత, వి. సునీత, జె. జ్యోతి, ఎం. జ్యోతి, మహేశ్వరి, బి. శోభా, బి. పద్మ, పి. రజిత, ఎం. ఆశ తదితరులు పాల్గొన్నారు.




## అక్రమ అరెస్టులతో అణచివేయలేరు

నర్సింహులపేట,మార్చి25 ప్రభాతవార్త:

హక్కుల సాధన కోసం పోరాటం చేస్తున్న బంజారా నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ఆరోపించారు.బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ పుణ్యక్షేత్రాన్ని నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో నర్సింహులపేట మండల ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ఉదయ నాయక్,సేవాలాల్ సేన నాయకులు రమేష్ నాయక్,వీరు నాయక్,శంకర్ నాయక్ లను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.అనంతరం అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ... హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారణం గిరిజన బిడ్డలేనని గెలిచిన తర్వాత ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిడం సిగ్గుచేటని మండిపడ్డారు.శాంతియుతంగా నిరసన తెలపడానికి వస్తున్న మమ్ములను అక్రమంగా అరెస్టులు చేయడం పట్ల ధ్వజమెత్తారు.



## ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం

నర్సింహులపేట,మార్చి25 ప్రభాతవార్త:

మండలంలోని పడమటి గూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయ వేషధారణలో పాఠశాలలో విధులు నిర్వహించి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల విధుల్లో తమదైన పాత్రల్లో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారు. డీఈఓ గా సాత్విక్,ఎంఈఓగా సానియా,హెచ్ఎం గా నందిత లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్, ఉపాధ్యాయుల బృందం శ్రీనివాస్,శేఖర్,మురళీధర్ తిరుపతయ్య,వెంకన్న తదితరులు ఉన్నారు.



## ఈనెల 26న మహాధర్నాను విజయవంతం చేయండి

- టీఎస్‌యుటీఎఫ్ పిలుపు

జనగామ టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :

కెజిబివి, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మార్చి 26న నిర్వహించబోతున్న మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ టీఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రావు, వెంకటేష్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అనాథ, పాక్షిక అనాథ బాలికల కోసం నిర్వహిస్తున్న కెజిబివిలు, మండల వనరులకేంద్రంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. కేజిబివిలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తూ అత్యుత్తమ ఫలితాలు సాదిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల వేతనాలు మాత్రం అతి తక్కువగా ఉన్నాయని వారు తీవ్ర శ్రమదోపిడికీ గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈనెల 26న హైద్రాబాద్ ధర్నా చౌక్‌లో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ ఆకుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాష్, హేమలత, కోశాధికారి శ్రీనివాస్ కార్యదర్శులు కందుల శ్రీనివాస్, కృష్ణ, నీలకంఠం, కృష్ణమూర్తి, యాదవరెడ్డి, తోట వెంకటేశ్వర్లు, వసంత్ నాయక్, ముషీర్‌ఖాన్, సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ లిబరేషన్ టైగర్ కామ్రేడ్ కుంజ రాము 22 వ వర్ధంతి ని విజయవంతం చేయండి : తుడుం దెబ్బ

**కొత్తగూడ మార్చి 25 ప్రభాత వార్త :**

ఆదివాసీ ముద్దు బిడ్డ ప్రజా యుద్ధ వీరుడు ఆదివాసీ లిబరేషన్ టైగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ కుంజ రాము స్వస్థలం మండలం లోని మోకాళ్ళ పల్లి గ్రామంలో 22 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ పిలుపునివ్వడం జరిగింది. అనంతరం తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలు ఇతర ప్రాంతాల వారిగా అభివృద్ధి చెందాలంటే స్వయం పాలన ఉద్యమాలు అవసరం అని త్రికరణ శుద్ధిగా నమ్మిన పోరాట యోధుడు ఉద్యమ నాయకుడు కామ్రేడ్ కుంజ రాము అని తుడుందెబ్బ నాయకులు అన్నారు. నాటి ఉమ్మడి వరంగల్ జిల్లా ఫాకాల కొత్తగూడ మండలం మోకాళ్ళ పల్లి గ్రామంలో కుంజ కన్నయ్యలచ్చమ్మ దంపతులకు 6 గురి సంతానంలో చివరివాడు నిరుపేద ఆదివాసీ కోయ తెగ లో పుట్టిన కుంజ రాము ఆదివాసీల పైనా జరుగుతున్న అన్యాలపై పదిహేను సంవత్సరాల వయసులోనే ఉద్యమ బాట పట్టారు. 35 ఏళ్ల పాటు జరిగిన అజ్ఞాత ఉద్యమ జీవితంలో ప్రజాస్వామ్య సామాజిక మార్పు కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక ఉద్యమాల రూప కల్పనలో క్రియాశీలకంగా వ్యవహరించారు. తుడుం దెబ్బ, మాదిగ దండోరా, డోలు దెబ్బ, మెకు దెబ్బ, పూసల కేక వంటి అనేక కుల ఉద్యమాలను సంఘీడితపరిచారని ఆదివాసీ ల స్వయం పాలన కోసం గెరిల్లా తరహా పోరాటామే శరణ్యం అని భావించిన కా. కుంజ రాము సెప్టెంబర్ 30.2004 నా ఆదివాసీ లిబరేషన్ టైగర్స్ అనే సంస్థనుస్థాపించాడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆదివాసి ఉద్యమాలను సంఘీటితం చేస్తూ ఆదిలాబాద్ నుండి శ్రీకాకుళం వరకు ఆదివాసీ తెగలను ఐక్యం చేస్తూ ప్రత్యేక పరిపాలన విధానాన్ని స్వయం పరిపాలన ఆదివాసులకు అందించాలని తద్వారా ఆదివాసి సమాజం విద్య ఉద్యోగ వైద్య ఆర్థిక రాజకీయ రంగాలలో పురోగతి సాధించగలరని ఆయన త్రికరణ శుద్ధిగా వ్యవహరించారు. జల్ జంగిల్ జమిన్ పై సర్వ హక్కులు ఆదివాసీలవే అని గుర్తించి మావ నాటే మావ రాజ్మా గూడెం లో మా రాజ్యం కావాలని నినదించి ఆదివాసీ తెగలను ఏకం చేసి పోరాడిన గోండ్ వీరుడు కుల్మ్రాము భీం వారసుడు కా. కుంజ రాము అని అన్నారు. ఆనాటి వరంగల్‌ఖమ్మం జిల్లాల సరిహద్దు కంబాల్ల పల్లిగోరిమిళ్ల అడవుల్లో ఏరమ్మ గుట్టలో పోలీసులకు ఏ ఎల్ టీ కుంజ రాము సైన్యానికి జరిగిన పోరాటం లో వీరమరణం పొందరు. ఆదివాసీల జీవితాలు పోరాటల తోనే ముడి పడి ఉన్నాయని ఆదివాసీల కోసం పోరాటాలు చేసి అమరులైన వీరులను స్మరించుకోవాలని ఆదివాసీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. మార్చి 27 న కా. కుంజ రాము 22 వ వర్ధంతి కి ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఉన్న ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకట రత్నం తుడుం దెబ్బ కొత్తగూడగంగారం మండలాల అధ్యక్షులు పూనెం సందీప్ పెనక వెంకన్న తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు పేదల ముఖంలో చిరునవ్వు సర్పంచ్ అనంతరావు

**కొత్తగూడ మార్చి 25 ప్రభాతవార్త :**

మండలంలోని గుంజేడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పండగలా సాగుతోంది. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనులు శరవేగంగా జరుగుతున్నాయని గుంజేడు సర్పంచ్ అనంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు పెద్దకాసు రాజేశ్వరి ఇంటి స్లాబ్ నిర్మాణ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలేం అనంతరావు కేవలం అతిథిలా వచ్చి వెళ్లకుండా స్వయంగా స్లాబ్ పనులను పర్యవేక్షించి లబ్ధిదారుల్లో భరోసా నింపారు లబ్ధిదారులకు నాణ్యతలో రాజీ పడకుండా ఇళ్లను త్వరగా పూర్తి చేసుకోవాలి. లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు సకాలంలో జమ అయ్యేలా మా పంచాయతీ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుంది. అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, బూర రమేష్, కారోబార్ అడ్డాగట్ల నరేందర్, ఉప సర్పంచ్ బోనగిరి ఉపేందర్, వార్డు సభ్యులు, తోలేం ఎలంద్ర వెంకన్న, శిరబోయిన కళ్యాణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, గ్రామ ముఖ్య సలహాదారులు బీజ్జ నాగయ్య, మేస్త్రీలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోడ్డెక్కిన ఆశా కార్యకర్తలు గద్దెను ఎక్కే ముందు ఆశ పెట్టారు

## ఎక్కాక మంత్రి సీతక్క మరిచారు.

**కొత్తగూడ మార్చి 25 ప్రభాతవార్త :**

గద్దెను ఎక్కేముదు ఆశ చూపారు. ఎక్కాక మమ్ముల్ని, మా ఆశల్ని మరిచిపోయారని ఆశ వర్కర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డు పై రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ నెలకు రూ. 18,000 కనీస వేతనం, పని ఒత్తిడిని, మానసిక క్షోభను తగ్గించి, సరైన పని వేళలను నిర్ణయించాలి.. ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, పీఎఫ్ పీ ఎఫ్ , ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని, విధి నిర్వహణలో మరణిస్తే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రమాద బీమా సౌకర్యం, మరియు దహన సంస్కారాల కోసం రూ.50 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# మక్క రైతుకు మద్దతు ధర ఏది మద్దతు ధర లేక నష్టపోతున్న రైతులు

**కొత్తగూడ మార్చి 25 ప్రభాత వార్త :**

మండలంలో మొక్కజొన్న కొనుగోలు కోసం ఇప్పటివరకు మార్క్ ఫెడ్ కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వలన మద్దతు ధర రాక మొక్కజొన్న రైతులు భారీగా నష్టపోతున్నారని, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్ అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లేక ఒక క్వింటా కు వ్యాపారులు రూ.1600 నుంచి రూ.1800 వరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని ఇప్పటికైనా ఈ ప్రాంత ఎమ్మెల్యే మంత్రి సీతక్క స్పందించి అధికారులతో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడ లో ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు అండగా ఉండాలని లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.



గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# శ్రీసీతారాముల కళ్యాణమహోత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ

**రఘునాథపల్లి, మార్చి 25 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి మండలకేంద్రంలోని దొడ్డుగుట్ట వద్ద గల శ్రీఅయోధ్య రామాలయం వద్ద ఈనెల 27న 10గంటలకు జరిగే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను మండలకేంద్రంలోని కమ్యూనిటీ హాల్లో



బుధవారం ఆలయ ధర్మకర్తలైన పాశం నిరంజన్, పాశం దయాకర్, పాశం రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బొల్లం ఉమారాణి రాజీవ్‌ల చేతుల మీదుగా 107వ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉమారాణి మాట్లాడుతూ దొడ్డుగుట్ట శ్రీ అయోధ్య రామాలయంవద్ద జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి గ్రామస్తులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని, స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి శ్రీ సీతారామచంద్రస్వామి వారికృప కటాక్షాలకు పాత్రులు కాగలరని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ బాలకిషన్, ఉపసర్పంచ్ ద్యావర యాకయ్య, వార్డు సభ్యులు స్పందన్, శ్రీనివాస్, గ్రామస్తులు శతరాశి రాములు, రాఘవ రెడ్డి, దుబ్బాక నాగేష్, శాడ శ్రీనివాస్, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## -ఎస్ఐ ఎస్‌కె. హమీద్

**బచ్చన్నపేట, మార్చి 25 ప్రభాతవార్త :**

ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని బచ్చన్నపేట ఎస్ఐ హమీద్ సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు బుధవారం మండలకేంద్రంలోని వాహనాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హమీద్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరంఅని స్పష్టం చేశారు. కార్లు నడిపించే వాహనదారులు సీటబెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయన్నారు. ముఖ్యంగా మద్యంతాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను వాహనదారులకు క్లుప్తంగా వివరించారు. ఈ విషయాలను యువకులకు, విద్యార్థులతోపాటు ఇతరులకు కూడా అర్థమయ్యేలా చెప్పాలని ఎస్ఐ సూచించారు. ప్రతి వాహనదారునికి ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, ప్రభుత్వం అందించే ప్రోత్సా హకాల గురించి వివరించారు. అనంతరం వాహనదారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది నర్సి రెడ్డి, వినయ్, అఖిల తదితరులు పాల్గొన్నారు.



# భూ సేకరణలో రైతులకు అన్యాయం జరగనివ్వద్దు

**అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**కన్వేయర్ బెల్ట్ ప్రాజెక్ట్ భూ సేకరణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

తాడిచర్ల నుండి కెటిపిపి వరకు ఏర్పాటు చేయనున్న కన్వేయర్ బెల్ట్ ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ విషయంలో భూములు కోల్పోతున్న రైతులతో నెగోషియేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, కెటిపిపి ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రాజెక్టు పురోగతిని, భూ సేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..ప్రాజెక్టు అమలులో భాగంగా ప్రభావితమవుతున్న రైతుల సమస్యలను పరిగణించి, వారికి న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియ పారదర్శకంగా, చట్టబద్ధంగా కొనసాగాలని, రైతులకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.రైతులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకుని పరిష్కార మార్గాలు కనుగొనేందుకు నెగోషియేషన్ కమిటీ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.



అందుకుగాను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సమావేశాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, భూ సేకరణకు సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు పూర్తిగా సిద్ధం చేసుకుని, ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ప్రాజెక్టు పూర్తి కావడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, కెటిపిపి సీఈ శ్రీ ప్రకాష్, ఎస్ఈ ముత్యాల రావు, సంబంధిత మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# పెగడపల్లిలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతం

**-ఆశ్రమ పాఠశాలలో పేద ప్రజలకు వైద్య సేవలు**

**-హాజరయిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

మహముత్తారం, మార్చి 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడవి ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో బుధవారం పోలీస్ మెగా మెడికల్ క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి శిబిరాల ద్వారా ప్రజల ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ..గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోలీస్ శాఖ సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఏరైవ్ ఏ లైవ్' కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు కూడా నిర్వహించామని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మెడికల్ క్యాంపులు కొనసాగిస్తామని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా సుమారు 6200 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు అందించబడ్డాయి. యశోద హాస్పిటల్ (హైదరాబాద్), ఏకశిల హాస్పిటల్ (హనుమకొండ), సిగ్మా హాస్పిటల్, కూరపాటి హాస్పిటల్స్, శరత్ లేజర్ ఐ కేర్ (హనుమకొండ), భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు చెందిన 34 మంది నిపుణులైన వైద్యులు 9 విభాగాల్లో సేవలు అందించారు. ఈ శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీరోగాలు, కంటి, చర్మ, చెవి,ముక్కు, గొంతు, ఎముకలు మరియు కీళ్ల సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహించబడ్డాయి. అదనంగా రక్త పరీక్షలు, 2డి ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎఫ్ఓ నవీన్ రెడ్డి, అదనపు ఎస్పీ నరేష్ కుమార్, డిప్యూటీ డిఎంహెచ్ఓ శ్రీదేవి, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సిఐలు, ఎస్ఐలు, మహముత్తారం తహశీల్దార్ దండు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మేడిపల్లి ఆశ్రమ పాఠశాలను ఆకస్మీకంగా తనిఖీ చేసిన కలెక్టర్**

**-స్కూల్ వసతులపై కలెక్టర్ ఆరా.. విద్యార్థులతో ముఖాముఖి...**

**-అపరిశుభ్రతపై సీరియస్, సిబ్బందికి కీలక సూచనలు**

కాటారం, మార్చి 25, ప్రభాతవార్త



విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం కాటారం మండలం, మేడిపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహం, భోజన శాల వంటి అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల వసతి గృహం నిర్వహణ, సిబ్బంది కొరత, మౌలిక సదుపాయాల పరిస్థితి తదితర అంశాలపై వివరాలు సేకరించారు. పోషకాహారం సమయానికి అందించడం వంటి కీలక అంశాల్లో సిబ్బందికి స్పష్టమైన సూచనలు జారీ చేశారు. చిన్న చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యపాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీ ద్వారా గ్రామీణ విద్యా వ్యవస్థలో మెరుగులు తీసుకురావడానికి మొదటి దశగా పరిగణించవచ్చు. ఎంపిడిఓ అద్దూరి బాబు, నాయబ్ తహసీల్దార్ రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# బయ్యారం గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేసిన అధనపు కలెక్టర్

బయ్యారం,మార్చి25,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలోని రాజరాజేశ్వరి గ్యాస్ ఏజెన్సీ గోదాం, కార్యాలయంను జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఉన్న ఎల్పీజీ సిలిండర్‌ల నిల్వలు, స్టాక్ రిజిస్టర్‌లు, బుకింగ్, పంపిణీ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు ఎల్పీజీ రిఫిల్ సిలిండర్లను సీనియారిటీ క్రమంలోనే పారదర్శకంగా అందజేయాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరుగకూడదని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. గ్యాస్ సరఫరాలో ఆలస్యం, అక్రమాలు, పిర్యాదులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో డిప్యూటి తహశీల్దారు సునీల్, ఎస్సై తిరుపతి, ఆర్.ఐలు ఉపేందర్, వెంకన్న, గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రిలో వైద్యులను నియమించాలి

మహబూబాబాద్ టౌన్,మార్చి25,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు సరిపోయే విధంగా వైద్యులు లేరని జిల్లా ఆసుపత్రిలో వైద్యులను నియమించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా అయిన తర్వాత 100 పడకల ఆసుపత్రిని 300పడకల ఆసుపత్రిగా మార్చారని, మెడికల్ కాలేజి రావడంతో వైద్య విధాన పరిషత్ నిర్వీర్యం అయిపోయిందన్నారు. వైద్య విధానపరిషత్ డాక్టర్లు, డీఏంయిా సంబందిత డాక్టర్లు ఆసుపత్రిని పట్టించుకోవడం లేదని, జిల్లా ఆసుపత్రిలో రోజుకు వెయ్యికి పైగా రోగులు వస్తున్నారని అన్నారు. ప్రస్తుత ఏరియా ఆసుపత్రికి ప్రసూతి ఆసుపత్రిగా మార్చాలని ఈ సందర్భంగా అసెంబ్లీలో ప్రస్తావించారు.

# ఆశాల సమస్యలు పరిష్కరించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి

గార్ల,మార్చి25,ప్రభాతవార్త:

వైద్యశాఖలో తక్కువ వేతనాలతో విధులు నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలకు రూ.18వేల కనీస వేతనం చెల్లించాలని ఆశా వర్కర్స్ యూనియన్ మండల నాయకురాలు రమాదేవి డిమాండ్ చేశారు. ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలో భాగంగా ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ఆశా కార్యకర్తలు బుధవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆశాలపై పనిభారం తగ్గించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని, ఆశా కార్యకర్తలు మరణిస్తే యాభై లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ చెల్లించాలని, మట్టి ఖర్చులకు యాభై వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు, కార్యకర్తలు నమ్మి, ఆశాకుమారి, విజయ, కౌసల్య, భద్రి, శాంతి, బుల్లి, నీలమ్మ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లి అంగన్వాడి కేంద్రంలో ప్రజా పాలన

చెన్నారావుపేట,మార్చి 25,ప్రభాతవార్త



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.అనంతరం ఏసీఎంఎస్ కమిటీ చైర్మన్ చిలపాక మొగిలి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అంగన్వాడి టీచర్ పి. విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు అన్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు సరైన పోషక ఆహారాలు అందుతాయని వారు అన్నారు, చిన్నపిల్లలు ఎదుగుదల,అక్షరాభ్యాసం అంగన్వాడి ద్వారానే ప్రారంభమవుతున్నాయని,మూడు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి టీచర్ పి.రజిత ఏఎన్ఎం రమ,ఆయా ఆరెల్లి నీల,రాయరాకుల కట్టమ్మ, మంద శారద తదితరులు పాల్గొన్నారు

## నెక్కొండను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి: గటిక అజయ్ కుమార్

నెక్కొండ,మార్చి 25,ప్రభాతవార్త



డెలిమిటేషన్ ప్రక్రియలో భాగంగా నెక్కొండ మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు,మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.నెక్కొండను నియోజకవర్గంగా ప్రకటిస్తే ప్రాంతీయ అభివృద్ధి వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడితే ప్రజలకు పరిపాలన మరింత చేరువ అవుతుందని, ప్రభుత్వ సేవలు త్వరితగతిన అందుబాటులోకి వస్తాయని తెలిపారు.మౌలిక సదుపాయాల అభివృద్ధి,రహదారులు,తాగునీరు,విద్య, వైద్య రంగాల్లో గణనీయమైన పురోగతి సాధ్యమవుతుందని చెప్పారు.అలాగే, రైతులకు సాగునీటి సదుపాయాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం లభిస్తుందని,యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు.మహిళల స్వయం సహాయక సంఘాలకు బలోపేతం కలగడం,చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించడం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావడంతో పాటు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు కావడానికి కొత్త నియోజకవర్గం కీలకంగా మారుతుందని ఆయన అన్నారు.ప్రాంతీయ అసమానతలు తగ్గి సమతుల్య అభివృద్ధి సాధ్యమవుతుందని కూడా ఆయన స్పష్టం చేశారు.

## పిఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

చెన్నారావుపేట,మార్చి 25,ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబానికి పిఆర్ ముదిరాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు.గ్రామాలు చెందిన చెట్ట బోయిన విజేందర్ అనే భవన నిర్మాణ కార్మికుడు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి మృతి చెందారు.ఈ మేరకు చింతకాయల మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పీఆర్ ముదిరాజ్ సేవా సమితి ఆధ్వర్యంలోపెసరు శాంతమ్మ సత్యనారాయణ పౌండేషన్ వారు ఒక క్వింటా బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు.నిరుపేద కుటుంబాలకు పీఆర్ ముదిరాజ్ సేవ సమితి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ముదిరాజ్ సేవా సమితి సలహాదారులు చింతకాయల మహేందర్ ముదిరాజ్,అల్లాడి నారాయణ, ఎదరబోయిన వీరేంద్రనాథ్, మంద ముక్తేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మక్క రైతుకు మద్దతు ధర ఏది?

**-మద్దతు ధర లేక నష్టపోతున్న రైతులు**

**-మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య**

నెక్కొండ,మార్చి 25,ప్రభాతవార్త



మక్క రైతుకు మద్దతు ధర ఏది?మద్దతు ధర లేక రైతులునష్టపోతున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్యఅన్నారు.నెక్కొండ మండలంలో మొక్కజొన్న కొనుగోలు కోసం ఇప్పటివరకు మార్క్ ఫెడ్ కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం వలన మద్దతు ధర రాక మొక్కజొన్న రైతులు భారీగా నష్టపోతున్నారని,మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లేక ఒక క్వింటాకు వ్యాపారులు 1600 నుంచి 1800 వరకు కొనుగోలు చేయడం వల్ల రైతులు భారీగా నష్టపోతున్నారని ఇప్పటికైనా ఈ ప్రాంత ఎమ్మెల్యే స్పందించి అధికారులతో మాట్లాడి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండలో ఏర్పాటు చేసి మొక్కజొన్న రైతులకు అండగా ఉండాలని లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

## ఎస్ఐఆర్ పై బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమం

చెన్నారావుపేట,మార్చి 25,ప్రభాతవార్త



మండలంలో బూత్ స్థాయి అధికారులకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ మహ్మద్ అబిద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బూత్ స్థాయి అధికారులు కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు కావడానికి లాంటి పొరపాట్లు లేకుండా చూసుకోవడానికి బి ఎల్ వోలు అత్యంత బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ శిక్షణలో మాస్టర్ ట్రైనర్ పిస్నింటి బాలాజీ రావు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అనుసరించాల్సిన విధానాలు,ఫీల్డ్ లెవెల్‌లో ఎదురయ్యే సమస్యలు వాటి పరిష్కారాలపై సమగ్రంగా వివరించారు.ఓటర్ల నమోదు,తొలగింపు,మార్పులు, చిరునామా మార్పులు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలనాధికారులు,బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## డీటీఎఫ్ నూతన కార్యవర్గ ఎన్నిక

ఖానాపూర్,మార్చి 25,ప్రభాతవార్త

డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీ.టీ.ఎఫ్) మండల శాఖ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి దార్ల రవీందర్ తెలిపారు.ఎన్నికల పరిశీలకుడు యాకయ్య పర్యవేక్షణలో ఖానాపూర్‌లో డీటీఎఫ్ మండల కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు.డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) ఖానాపూర్ మండల శాఖ అధ్యక్షుడిగా నాంపల్లి. రాజశేఖర్,ప్రధాన కార్యదర్శిగా పి.సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు.మండల కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి.ఉపాధ్యక్షులుగా వి.వాగ్య, కె. నీరజ ఎన్నిక కాగా,కార్యదర్శులుగా పి.సురేందర్, కె.సూరయ్య, వి.శ్రీనివాస్ నియమితులయ్యారు.జిల్లా కౌన్సిలర్లుగా కె.యాకయ్య, కె.కళ్యాణి, కె.నర్సింహులు ఎన్నికయ్యారు.ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా ఎ.హుస్సేన్, సభ్యులుగా బి.ఈర్య,బి.దివ్యశ్రీ ఎంపికయ్యారు.అనంతరం డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాగిత యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మరింత నిధులు కేటాయించాలని కోరారు.పెండింగ్ డి.ఏలు, జీపీఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ,పీఆర్‌సీనివేదికను ఆలస్యం చేయకుండా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కొర్ర రమేష్, కె.కొమురయ్య, ఎం. జగన్, శ్రీధరస్వామి,వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## అరెస్టును నిరసిస్తూ పోలిస్టేషన్ ముందు ఆందోళన

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త

అట్రాసిటి కేసులో అక్రమంగా కేసు పెట్టారంటూ ఇందుకు నిరసనగా బాధితుడి తరుపున పలువురు పోలిస్టేషన్ ముందు బైటాయించి ఆందోళన చేసిన సంఘటన చెన్నారావుపేట మండలంలో బుదవారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని జల్లి గ్రామంలో గత ఇరవై రోజుల క్రితం వంగపండ్ల పెద్ద రాజు ఇంటి వద్ద శుభకార్యం జరిగిందన్నారు. అక్కడికి ఇదే గ్రామానికి చెందిన దొంతరబోయిన కొమ్మాలు వెళ్లి తరిగి వస్తున్నాడన్నారు. ఈ క్రమంలో ఇదే గ్రామానికి చెందిన మంచాల సురేష్ కొమ్మాలు ఇరువురి మధ్య గొడవ జరిగిందన్నారు. అదే క్రమంలో కొమ్మాలు కుమారులు సురేష్‌ను కొట్టారన్నారు. దీంతో తనపై కొట్టడమే కాకుండా తిట్టారంటూ బాధితుడు సురేష్ పోలిస్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అతని ఫిర్యాదు మేరకు కొమ్మాలుతో పాటు రాజేందర్, సురేష్, నరేష్‌లపై అట్రాసిటి కేసు నమోదు చేశారు. అందులో భాగంగానే ఎస్ఐ రాజేష్‌రెడ్డి బుదవారం రిమాండ్‌కు తరలించారు.

**-అరెస్టుకు నిరసనగా ఆందోళన....:**ఇట్టి విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ యాట సుధాకర్ ఉపసర్పంచ్ మేర్గు బాబు ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు కాట కుమారస్వామి అంబాల ప్రవీణ్ బషీర్, క్రాంతితో పాటు వారి బందువులు గ్రామస్తులు పోలిస్టేషన్‌కు తరలివచ్చారు. ఇరువురి మధ్య పరస్పరం జరిగిన గొడవను కావాలనే ఇలా రాద్ధాంతం చేశారంటూ వారు స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. కేవలం రాజకీయంగా కక్ష సాధించుకునేందుకే ఇలా తప్పుడు కేసు నమోదు చేశారన్నారు. పోలిసుల తీరు నిరసిస్తూ నిరసన కొనసాగించారు. అనంతరం అక్కడికి చేరుకున్న పోలిసులు వారిని చెదరగొట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా పోలీసులు వాస్తవ విషయాలు తెలుసుకోవాలన్నారు. దీనిపై తాము న్యాయం జరిగేంత వరకు ముందుకెళతామన్నారు.

## మరోసారి ఔదార్యం చాటుకున్న మెపా సంఘం

**-మృతుని కుటుంబానికి లక్ష రూపాయల సాయం**

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త

ఆపదలో ఉన్న ముదిరాజ్ కులస్తులను ఆదుకునేందుకు ముందుండే మెపా సంఘం మరోసారి ఔదార్యాన్ని చాటుకుంది. చెన్నారావుపేట గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు చెట్టబోయిన విజేందర్ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఇతని భార్య స్వప్న ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

**-అండగా నిలిచిన ముదిరాజ్ దాతలు...**

కాగా బాధితుడి కుటుంబ దుస్థితికి ముదిరాజ్ ఎంప్లాయిస్, మెపా సంఘం బాధ్యులు స్పందించారు. కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మొత్తం 170 మంది ముదిరాజ్ దాతల నుండి వచ్చిన రూ.ఒక లక్షను మృతుడి కుమార్తెల పేరా పోస్టాఫిస్టులో ఫిక్స్‌డు డిపాజిట్ చేసి అట్టి పత్రాలను కుటుంబానికి అందించారు. కాగా తమ దుస్థితికి స్పందించి అండగా నిలిచిన దాతలకు బాధిత కుటుంబం కృతజ్ఞత తెలిపింది. ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, సమన్వయకర్త చెట్టబోయిన రఘుపతి, అల్ల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు కీసరి సాంబరాజు, మండల నాయకులు రొడ్డ కుమారస్వామి, హంస రామకృష్ణ, పొన్నం రమేష్, పొన్నం రాజు, వేణు, రవి, ముత్యం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే కుమారుడి జన్మదిన వేడుకలు

చెన్నారావుపేట, మార్చి 25, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుమారుడు దొంతి అవియుక్తరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు సిద్దెన రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అలాగే పలువురికి పండ్లను అందించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ రమేష్, మండల ప్రధాన కార్యదర్శి రాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు కృష్ణచైతన్యరెడ్డి, మహేందర్, దార రంజిత్, రాకేష్, రాంచంద్రు, హరీష్, రాంబాబు, విజయరామరాజు, రాజేందర్, నర్సయ్యగౌడ్, కయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ఆధునీకీకరణ

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 ప్రభాతవార్త :



"ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా కాకతీయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగంలోని ల్యాబ్‌ను ఆధునికీకరించినట్లు విభాగాధిపతి డాక్టర్ బి.రమ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధునికీకరించిన ల్యాబ్‌ను వైస్ చాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విభాగంలో ఇప్పటికే ఉన్న 30 కంప్యూటర్లతో పాటు రిజిస్ట్రార్ నిధుల ద్వారా అదనంగా 30కొత్త కంప్యూటర్ సిస్టమ్స్‌ను సమకూర్చి మరో ల్యాబ్‌ను ఆధునికీకరించారు. విభాగ అధ్యాపకులు డాక్టర్ బి.రమ, డాక్టర్ మంజులకు మంజూరైన రుసా నిధులతో అవసరమైన పరికరాలను కూడా సమకూర్చినట్లు తెలిపారు. ల్యాబ్ సదుపాయాలు తరగతులకు, ప్రాక్టికల్స్‌కు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం,ఆచార్య బి.సురేష్ లాల్, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య జి. హనుమంతు, విభాగ అధ్యాపకులు డాక్టర్ డాక్టర్ రమేష్, డాక్టర్ సలోని ఫాతిమా, డాక్టర్ నీలిమ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం సందర్భంగా, ఈగుల్ ఫోర్స్" తెలంగాణ సహకారంతో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్.రమణ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారులు డాక్టర్ డి.శైలజ, డాక్టర్ ఎం.సౌజన్య మాట్లాడుతూ మత్తు రహిత సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వ్యసనానికి దారితీసే కారణాలు, వాటి వల్ల కలిగే శారీరక, మానసిక నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సూచనలను సవరించాలి

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 25 ప్రభాతవార్త :



రాష్ట్ర విద్యారంగ అభివృద్ధికి తెలంగాణ విద్య కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళి చేసిన సూచనల్లో కొన్నింటిని సవరించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ ఎస్.డి.ఎల్.సి.ఇ.లోగల సైకాలజీ విభాగంలో భారత జాతీయోద్యమ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతి స్మారక వారోత్సవాల ఈనెల23 నుండి 30వరకు సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ దేశంలో నిజమైన స్వాతంత్రం కోసం , కుల మత ఆర్థిక అసమానతలు లేని సంపూర్ణ సమాజం కోసం పోరాడుతూ ప్రాణాలు అర్పించిన షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థి, యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు అజయ్, అనూష, వినయ్, లోకేష్, ప్రవర్ధన్, శివకుమార్, దేవా, పూజిత, రమ్య, తేజస్విని, ప్రతాప్, ధర్మ, సోనీ,అమూల్య ,మాళవిక పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో వేగవంతంగా పనిచేయాలి

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూపాలపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, సర్వే శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భూ వివాదాలకు సంబంధించిన అన్ని రికార్డులు, పొజిషన్ సమగ్రంగా పరిశీలించి నివేదికలను అందచేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రెవెన్యూ మరియు అటవీ శాఖలకు సంబంధించిన భూ వివాదాల విషయంలో సంయుక్త సర్వేలు నిర్వహించడం ద్వారా హద్దులను నిర్ణయించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. భూ సరిహద్దుల విషయంలో తలెత్తుతున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు పనిచేయాలని సూచించారు. అలాగే, భూ సమస్యల పరిష్కార ప్రక్రియలో పారదర్శకత పాటించాలని ఆయన అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, భూపాలపల్లి, గన్ పూర్, గోరి.కొత్తపల్లి, రేగొండ, చిట్యాల, టేకుమాట్ల, మొగుళ్ల పల్లి మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు చేరువగా బ్యాంకింగ్ సేవలు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### మంజూరు నగర్‌లో స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ ఏర్పాటు

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో




బ్యాంకింగ్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో మంజూరు నగర్‌లో కొత్తగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ప్రారంభించినట్లుజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం మంజూరు నగర్‌లో ఎస్బిఐ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాజిల్లా అభివృద్ధిలో భాగంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల విస్తరణ అత్యంత అవసరమని తెలిపారు. ఈ కొత్త బ్రాంచ్ ప్రారంభం ద్వారా స్థానిక ప్రజలకు సులభంగా బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వస్తాయని, ముఖ్యంగా రైతులు, చిన్న వ్యాపారులు మరియు మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే, డిజిటల్ బ్యాంకింగ్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన సేవలు అందించడం ద్వారా సమయం ఆదా అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. సేవల్లో ప్రజల మన్ననలు పొందాలని ఈ బ్రాంచ్‌లో సేవింగ్స్ ఖాతాలు, రుణ సదుపాయాలు, డిజిటల్ లావాదేవీలు, ఏటీఎం సేవలు వంటి అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ఈ బ్రాంచ్ కీలక పాత్ర పోషిస్తుందని అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్డియం తిరుపతి, డిజిఎం గన్ శ్యాం సోలంకి, ఆర్ ఎం సుబ్బారావు, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు విమర్శించారు. బుధవారం కోరుట్ల పట్టణంలో ఆర్డిఓ కు సంఘ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పెన్షనర్లకు ముప్పు వాటిల్లే గొడ్డలి పెట్టు లాంటి చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీ కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం, కరువు భత్యాన్ని కూడా నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. కేవలం వారు రిటైర్డ్ అయిన రోజున ఉన్న పెన్షన్ ను మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించడం పెన్షనర్ల అస్తిత్వానికే ముప్పు అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞాపన పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రకాష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి మురళి, వైస్ ప్రెసిడెంట్ భూపతి, శ్రీదేవి, కిషన్, శంకర్, రాజ గంగాధర్, సంఘ ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

